www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 324 | సోమవారం, 20 ఏప్రిల్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 324 | MONDAY, APRIL 20, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## బాణసంచా తయారీ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

2 లో..

- 19 మంది మృతి • పలువురికి తీవ్ర గాయాలు
- తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో పెను విషాదం
- ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం

## అజారుద్దీన్, కోదండరాం పేర్లను
# ఆమోదించండి

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఒకే చేయండి • గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- డ్రగ్స్ తీసుకోబోమంటూ విద్యార్థుల నుంచి • ప్రమాణ పత్రం తీసుకోవాలని గవర్నర్ సూచన • తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను ఆమోదించాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గతంలో అప్పటి గవర్నర్ వద్దకు ఈ ఫైల్ రాగా న్యాయ నిపుణుల అభిప్రాయం సైతం తీసుకున్నారని, నియామకానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలిసి ఆదివారం లోక్‌భవన్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్సీల నియామకంతోపాటు విద్యారంగానికి సంబంధిం చిన అంశాలపై చర్చించారు. ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్ ఆరు నెలల్లోపు చట్టసభల సభ్యుడు కావాల్సి ఉంది. నెలాఖరుకు ఆ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గతంలో జరిగిన పరిణామాలను గవర్నర్‌కు సీఎం వివరించినట్లు తెలిసింది. కాగా, విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణ పత్రం తీసుకోవాలని గవర్నర్ సూచించగా.. తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల నిరోధంపై ప్రచారానికి సంబంధించి జూన్12న ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంపై సీఎంతో గవర్నర్ చర్చించారు. కాగా, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి సీఎస్ రామకృష్ణా రావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి.. ఇప్పటిదాకా జరిగిన ప్రాసెసను వివరించినట్లు సమాచారం.



## తమిళనాడులో తిరిగి డీఎంకె కూటమిదే
# అధికారం

- లౌకికవాదం కోసం తమిళ ప్రజలు ముందుంటారు • తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

షోలింగేర్ సర్కిల్: ముఖ్యమంత్రి,డీఎంకే అధినేత స్టాలిన్ నాయకత్వంలోని కూటమి తమిళనాడులో తిరిగి మంచి మెజారిటీతో అధికారంలోకి రాబోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన తమిళనాడు రాష్ట్రంలోని రాణిపేట జిల్లా షోలింగేర్ సర్కిల్ సమీపంలోని పండియానల్లూర్ లో ఏర్పాటుచేసిన రాహుల్ గాంధీ సభలో పాల్గొన్నారు. సభ ఏర్పాట్ల ముందు శనివారం ఉదయం రాణిపేట జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ప్రసంగించారు. లౌకిక వాదాన్ని బలోపేతం చేయడంలో సంరక్షించడంలో తమిళనాడు ప్రజలు ముందుంటారని తెలిపారు. వీరగడ్డకు, ఆత్మగౌరవానికి తమిళనాడు మారుపేరు అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తపించే ఒక సామాన్య కార్యకర్తగా మీ అందరి ముందుకు వచ్చానని డిప్యూటీ సీఎం తెలిపారు. తమిళనాడు అంటే కేవలం ఒక రాష్ట్రం కాదు అదొక సిద్ధాంతం. పెరియార్, అన్నాదురై, కలైంజర్ కరుణానిధి వంటి గొప్ప నేతలు ఇక్కడ సామాజిక న్యాయానికి పునాది వేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పీఠంపై కూర్చున్న పెద్దలు తమిళనాడు సంస్కృతిని, భాషను, హక్కులను కాల రాయాలని మిగతా 2లో..

# నేడు మేడిగడ్డకు పయనం

- బ్యారేజీ పరిశీలన.. అక్కడే అధికారులతో సమీక్షించనున్న సిఎం • కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ • నస్తూర్‌పల్లి బహిరంగ సభకు హాజరు • అక్కడ్నుంచే 2వ విడత 'రైతుభరోసా' విడుదల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:



రాష్ట్రంలో రైతు భరోసా రెండో విడత నిధులు సోమవారం విడుదల కానున్నాయి. నెల రోజుల క్రితం తొలి విడతగా రాష్ట్రంలోని రైతులందరికీ ఒక ఎకరం వరకు భూమికి సంబంధించిన సాయాన్ని ప్రభుత్వం అందజేసిన విషయం తెలిసిందే. సోమవారం రెండో ఎకరానికి సంబంధించిన చెల్లింపు జరగనుంది. ఉదాహరణకు ఒక రైతుకు 1 ఎకరం 20 గుంటల భూమి ఉంటే.. ఒక ఎకరానికి సంబంధించి గతంలోనే రూ.6 వేల సొమ్ము అందింది. మిగతా 20 గుంటల భూమికి ఇప్పుడు జమకానుంది. రెండెకరాల కన్నా ఎంత ఎక్కువ భూమి ఉన్నా.. సదరు రైతులకు అందులో రెండో ఎకరానికి సంబంధించిన రైతు భరోసా సోమవారం అందనుంది. అంటే ఎకరంలోపున్న రైతులకు తొలి విడతలోనే రైతు భరోసా పూర్తయింది. రెండు ఎకరాల వరకు భూమిఉన్న వారికి ఇప్పుడు చెల్లింపు పూర్తికానుంది. ఇదే తరహాలో విడతల వారీగా మిగతా భూములకూ నిధులు ఇవ్వనున్నారు. ఈ చెల్లింపునకు సంబంధించి పట్టాదారు పాస్‌బుక్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. ఒక రైతుకు రెండు చోట్ల భూమి ఉండి, రెండు పాస్‌బుక్‌లు ఉంటే.. రెండింటిలోనూ ఒక్కో ఎకరానికి ఇప్పటికే చెల్లింపు పూర్తయింది. ఇప్పుడు రెండో ఎకరానికి చెల్లింపు జరగనుంది. రాష్ట్రంలో మొత్తంగా 73 లక్షల పట్టాదారు పాస్‌బుక్‌లు ఉన్నాయి. రైతుభరోసా అమలు కోసం ప్రతి సీజన్‌కు సుమారు రూ. 9 వేల కోట్ల చొప్పున ఏటా రూ.18 వేల కోట్లు కావాలి. ఏ సీజన్‌లో అయినా ఏకమొత్తంగా చెల్లించాలంటే నిధుల సర్దుబాటు చాలా కష్టం. ఈ క్రమంలోనే ప్రభుత్వం విడతల వారీగా నిధులు ఇస్తోంది. గత నెల 23న సిద్దిపేట జిల్లా నర్మెట్ట వేదికగా తొలి విడత రైతుభరోసానను ప్రభుత్వం విడుదల చేసింది. 68,89,955 మంది రైతుల ఖాతాల్లో రూ.3,447 కోట్లు నగదు జమ చేసింది. ఎకరంలోపే భూమి ఉన్న రైతులకు విస్తీర్ణానికి అనుగుణంగా సొమ్ము చెల్లించారు. ఇప్పుడు రెండో విడతలో 45,11,947 మంది రైతులకు రూ.2,206 కోట్లను అందించనున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ఏర్పాట్లు చేసింది. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటుచేసే ప్రజాపాలన సభలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో విడత రైతుభరోసా విడుదల చేస్తారు. దీంతో రెండు విడతల్లో కలిపి రైతులకు అందే సొమ్ము రూ.5,653 కోట్లు అవుతోంది. ఇక మూడో విడత చెల్లింపులను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని సీఎం రేవంత్ ఇప్పటికే చెప్పారు. అయితే మూడో విడతలో మరో ఎకరానికి ఇస్తారా? ఐదెకరాల వరకు పూర్తిచేస్తారా? అనే స్పష్టత రావాల్సి ఉంది.

## జగిత్యాలలో నేడు
# ప్రజా ఆశీర్వాద సభ

- ఏడాది తర్వాత ప్రజాక్షేత్రంలోకి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ • ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్న జీవన్‌రెడ్డి




జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

కాంగ్రెస్ మాజీ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి సోమవారం చేరనున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభ పేరిట సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహి స్తోంది. ఈ సభలోనే బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సమక్షంలో జీవన్‌రెడ్డి ఆ పార్టీలో చేరనున్నారు. సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గత రెండుమూడు రోజులుగా జగిత్యాలలోనే మకాం వేశారు. గతేడాది ఏప్రిల్‌లో ఎల్కతుర్తి సభలో పాల్గొన్న కేసీఆర్.. సుమారు ఏడాది తర్వాత జగిత్యాల సభ ద్వారా మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో బహిరంగ సభలో కేసీఆర్ ఏం మాట్లాడతారన్నదానిపై అటు పార్టీలోనూ ఇటు ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది. జగిత్యాలలోని వివేకానంద స్టేడియంలో సభ నిర్వహిస్తున్నారు. కేసీఆర్‌తో పాటు సుమారు 50 మంది వరకు వేదికపై ఆసీనులయ్యే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి, వేము లవాడ, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి సుమారు లక్ష మంది ఈ సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొంటున్నారనగానే సీఎం రేవంత్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. జగిత్యాల సభను దృష్టిలో ఉంచుకొని ముందే రెండో విడత రైతు భరోసా ప్రకటించారని ఆదివారం ఆయన పేర్కొన్నారు.



2 లో..

## తెలంగాణకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం

- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరు నెలల్లో
# డిజిటల్ హెల్త్ కార్డులు



- పైలట్ ప్రాజెక్టుగా సంగారెడ్డి ఎంపిక
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

బర్కత్‌పుర, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరు నెలల్లో డిజిటల్ హెల్త్ కార్డులు అందజేస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నగదురహిత వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఇందుకోసం మిగతా 2లో..



## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
# నిర్లక్ష్యం వద్దు

2 లో..

సంపుటి: 1 సంచిక: 324 వార్త వేదిక సూర్య సోమవారం, 20 ఏప్రిల్, 2026

# తెలంగాణకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం

మహబూబ్ నగర్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ,ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, వంశీ కృష్ణ తదితరులు మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థలో నియంతృత్వానికి తావులేదని లోకసభ లో నిరూపితమైంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చా లనే వారికి నిన్నటి బిల్లు వీగిపోవడం చెంపపెట్టు లాంటిది. 44 సంవత్సరాలుగా వాళ్ళ పార్టీకి ఒక్క బీజేపీ మహిళా అధ్యక్షురాలు లేదు. కాంగ్రెస్ పార్టీ పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించింది. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ యాక్ట్. స్థానిక సంస్థలు ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ..మహబూబ్ నగర్ మేయర్ మహిళా అయింది అంటే కాంగ్రెస్ పార్టీ . రాజకీయ పరమైన నియంతృత్వం. డిలిమిటేషన్ ద్వారా దక్షిణ భారతదేశానికి అన్యాయం జరిగే విధంగా సీట్లు పెంచడంతో పాటు దానికి మహిళా బిల్లు జోడించడం అంటే వారికి చిత్తశుద్ధి లేదు. మా పార్టీ అధ్యక్షురాలు, ప్రధాని,రాష్ట్రపతి, లోకసభ స్పీకర్ ను మహిళలను చేసిన చరిత్ర కాంగ్రెస్ దని అన్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన మహిళా బిల్లు వచ్చే ఎన్నికల్లో రిజర్వేషన్లు వచ్చేలా పెట్టండి. మహిళా బిల్లులో ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ కోటా ఉండాలని కాంగ్రెస్ పార్టీ స్టాండ్. సంఖ్యా బలం ఉందని ఇష్టారీతిన వ్యవహరించారు ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరించడం వల్లే బిల్లు వీగిపోయింది..హ్యాట్సాఫ్ ఇండియా కూటమి ఎంపీలకు 2/3 శాతంలో 54 ఓట్లు తక్కువ వచ్చాయి. మహిళలకు సంబంధించి మొసలి కన్నీరు కారుస్తూ డిలీమిటేషన్ తో లేకగడుతూ ఇండివిజువల్ కాకుండా బిల్లు పెట్టారు ప్రజాస్వామ్యాన్ని నిరంకుశత్వంగా కూని చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లకే కట్టుబడి ఉందని అన్నారు. మహిళా సాధికారతగా వెళ్తున్న తెలంగాణ మహిళలు బీజేపీ కుట్రలు తిప్పికొట్టాలి. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష దశాబ్దాలుగా ఉంది. విద్యార్థులు,యువకులు అమరులైతే ఆనాడు పార్లమెంట్ సభ్యుడిగా కొట్లాడి ఆర్టికల్ 3 ద్వారా లోకసభ,రాజ్యసభ లో ఆమోదం పొంది ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. బీజేపీ ఎంపీ దుర్మార్గుడు తెలంగాణ విభజన ను భారత్ పాకిస్థాన్ విభజన తో పోల్చి అవమానపరిచే విధంగా మాట్లాడారు. అదే సభలో ఉన్న తెలంగాణ బీజేపీ ఎంపీలకు చీము నెత్తురు లేదా అని నిలదీసారు.

బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కాకినాడ తీర్మానం లో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్నది ఎవరు. మీ వల్లే తెలంగాణ ఆలస్యం అయింది. మాంధ్రులు తెలంగాణ విభజన ను వ్యతిరేకించిన స్వయంగా అద్వానీ తో చర్చించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరిచారు. తెలంగాణ రాష్ట్ర కోసం రాజీనామా చేయమని అంటే పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి తేజస్వి సూర్య తప్పుయింది అని



ఒప్పుకున్నారు అని అంటున్నారు. తేజస్వి మాటలు రికార్డుల నుండి తొలగించకపోతే కిషన్ రెడ్డి,బండి సంజయ్,స్థానిక ఎంపీ డీకే అరుణ మీరు తెలంగాణ ద్రోహులుగా మిగులుతారు. ఇది రాజకీయం కాదు తెలంగాణ ఆత్మగౌరవం తెలంగాణ కోసం కాళ్లు మొక్కినొల్లం..పార్లమెంట్ లో కొట్లాడినోల్లాం తెలంగాణ కు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం డిలిమిటేషన్ పై ఆల్ పార్టీ మీటింగ్ పెట్టీ మీ ఆలోచనలు చెప్పి సలహాలు సూచనలు అడిగారా, బిల్లు వీగిపోయిన బతికున్న చచ్చిపోయిన శవం లాగ. బీజేపీ కేంద్ర ప్రభుత్వం డిలిమిటెషన్ కి మహిళా బిల్లు కలిపి పెట్టొద్దు. రాహుల్ గాంధీ నాయకత్వంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అవుతుందని అన్నారు.

### రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

# నిర్లక్ష్యం వద్దు

- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి
- కరీంనగర్‌లో ఘనంగా అరైవ్ అలైవ్ వారోత్సవాలు
- బాధిత కుటుంబాల గాథలు విని సభికుల కంటతడి

కరీంనగర్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ''ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న 'అరైవ్ - అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి శుక్రవారం కరీంనగర్ విచ్చేశారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీల ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ. సదస్సులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. కలచివేసిన సంఘటన: ఇటీవల సంగారెడ్డిలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా, ఆ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్న ఘటన తనను ఎంతో కలిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి నిర్లక్ష్యం నిండు సంసారాన్ని ఎలా రోడ్డున పడేస్తుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్: వాహనదారులు కేవలం డ్రైవింగ్‌పైనే కాకుండా, "చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ వాహనం నడపాలని అలాగే నిరంతరం 3 సెకండ్స్ బ్రేక్ రూల్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులు పంచుకున్న అనుభవాలు సభికులను కంటతడి పెట్టించాయి. వారి మాటలు వాహనదారులకు ఒక చెంపపెట్టు లా ఉండాలని, రోడ్డుపై వెళ్లేటప్పుడు బాధ్యతగా ఉండాలని డీజీపీ స్పష్టం చేశారు.బాధిత కుటుంబాలకు పోలీసు శాఖ తరుపున నగదు అందజేశారు. అలాగే రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన లెటర్ టూ ఏ ఫాదర్ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు డీజీపీ చేతులమీదుగా అందజేశారు.సకాలంలో స్పందించి రోడ్డు ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్ ప్రమాదానికి గురైన గంటలోపు ఆసుపత్రిలో చేర్పించి వారి ప్రాణాలను కాపాడినందు కు పలువురిని డీజీపీ స్వయంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా గ్రామ మరియు వార్డు స్థాయిల్లో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు రక్షణగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ

- రేవంత్‌కు హైట్ తక్కువ అనుకున్నాం, బుర్ర కూడా తక్కువనే: కేటీఆర్

జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:



ఏప్రిల్ 20వ తేదీన జగిత్యాలలో నిర్వహించనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణాన్ని సందర్శించిన తరువాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ మాట్లాడుతూ.. జగిత్యాలలో కోలాహలం, ఒక పండుగ వాతావరణం ఇవ్వాళ అందరికీ కనబడుతోంది. జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమవుతుంది. జగిత్యాల నుంచే మళ్లీ పూర్వ వైభవం సాధిం చడానికి, కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావడానికి జగిత్యాల ప్రజల ఆశీర్వాదంతోనే కదం తొక్కుతాము. ఇవాళ వాస్తవం ఏమిటంటే రాష్ట్రంలో ఒక రాజకీయ పునరేకీకరణ జరుగుతోంది. సింహం బయటికి వస్తోంది అంటే గుంటనక్కల గుండెల్లో ఇవాళ రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఎంత సిల్లీ రాజకీయాలు చేస్తున్నారంటే.. కేసీఆర్ ఇక్కడికి వస్తున్నారంటే రేవంత్ మేడిగడ్డకు వెళ్తాడట. రెండున్నరేళ్లుగా మేడిగడ్డకు వెళ్లేందుకు ముఖ్యమంత్రికి సమయం లేకుండా ఉండి, అర్జెంట్గా కేసీఆర్ బహిరంగ సభ ఇక్కడ ఉంటే.. టీవీల్లో సగం కేసీఆర్ను చూపెట్టాలి, సగం రేవంత్ రెడ్డిని చూపెట్టాలి అనే కుట్రతో వెళ్తున్నాడు. పేపర్లలో సగం రేవంత్ రెడ్డిదే రాయాలి, అవతలి వైపు కేసీఆర్ది రాయాలని ఒక చిల్లర ప్రయత్నం. అంటే ఇంత కుత్సితమైన, ఇంత కుసంస్కారమైన, ఇంత చిన్న మెదడు ఉన్న ముఖ్యమంత్రి బహుశా భారతదేశంలో ఎవరూ ఉండరు.. రేవంత్ తప్ప. ఆయనకు హైట్ తక్కువ అనుకున్నాం, బుర్ర కూడా తక్కువనే నని అన్నారు. మూడేళ్లుగా గుర్తుకు రాని ఈ రోడ్డు, ఇప్పుడే గుర్తుకు వచ్చింది సడన్గా. ఇంత చీప్ రాజకీయాలు, ఇంత చిల్లర ప్రయత్నాలతో జగిత్యాలలో జన ప్రభంజనాన్ని అడ్డుకుంటామని రేవంత్ రెడ్డి, అదేవిధంగా ఇక్కడున్న హైబ్రిడ్ ఎమ్మెల్యే.. ఒక హైబ్రీడ్ కూడా కాదు, ఇది ఏం బ్రీడో.. ఇది క్రాస్బ్రీడ్.. ఆ బ్రీడ్ ఎమ్మెల్యే ఇక్కడున్న ఆయన ఏ పాటో ఆయనకే తెలియదు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కూర్చుంటాడు, కాంగ్రెస్ మంత్రి పక్కన కూర్చుంటాడు. క్రాస్ బ్రీడ్ అనాలా, హైబ్రిడ్ అనాలా, ఏ బ్రీడ్ అనాలి? ఆయన ఏందో ఆయనే చెప్పుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డికి భరతం పట్టడానికి తెలంగాణ ప్రజలు ఇప్పటికే రంగం సిద్ధం చేశారనే ఒక వాతావరణం వస్తుందనే భయం ఆయనకు పట్టుకుంది. ఆయన అట్టర్ఫ్లాప్ పాలన.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లు.. అన్ని వర్గాలను మోసం చేసిన విషయం బయటపడుతుందని ఆయనకు భయం పట్టుకుంది. అందుకే ఈ రకమైన చిలిపి ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఒకటి మాత్రం వాస్తవం. ఇదే జగిత్యాలలో కేసీఆర్ గారు గతంలో ఎన్నో బహిరంగ సభలు నిర్వహించారు. ఈ సభ కూడా అద్భుతంగా విజయవంతమవుతుందని అన్నారు. కేసీఆర్ చాలా కాలం తర్వాత జగిత్యాల వేదిక నుంచి తెలంగాణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడబోతున్నారు. ఆయన ఏమి మాట్లాడతారో వినాలని తెలంగాణ రైతులు, మహిళలు, విద్యార్థులు, యువకులు, పెద్దలు అందరూ ఎదురుచూస్తున్నా రు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని సంయమనంతో, సమన్వయంతో, ఓపికతో నిర్వహించడం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, సుంకే రవిశంకర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, తుల ఉమ, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### తమిళనాడులో తిరిగి డీఎంకె

# కూటమిదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్నారని వారిని ఎదుర్కోవాలి అంటే సెక్యులర్ శక్తుల ఐక్యత అవసరం అన్నారు. సీఎం. ఎంకే స్టాలిన్ నాయకత్వంలో తమిళనాడు అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుంది, రాహుల్ గాంధీ ప్రేమ సందేశం స్టాలిన్ అభివృద్ధి నినాదం ఒకటి అయ్యాయి, డీఎంకే కూటమి గెలుపు కేవలం తమిళనాడుకే కాదు దేశానికి దిక్సూచిగా మారబోతుంది అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల వరకు ఒకేసారి రైతులకు రుణమాఫీ, తెల్ల రేషన్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం వంటి హామీలను అమలు చేసి చూపించామని వివరించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ డిఎంకె కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి, తమిళ ప్రజలు వేసే ఓటు కేవలం ఒక గుర్తుపై వేసే ముద్ర కాదు అది విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా వేసే ఓటు అది నియంతృత్వానికి వ్యతిరేకంగా వినిపించే ప్రజాస్వామ్య గొంతుక అన్నారు. మరోసారి తమిళనాడు తన ఆత్మ గౌరవాన్ని చాటుకోవాలి ఇక్కడ విద్వేషానికి చోటు లేదు కేవలం ప్రేమ, సమధర్మానికి మాత్రమే చోటు ఉందని నిరూపించాలి డీఎంకే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరు నెలల్లో డిజిటల్ హెల్త్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

పైలట్ ప్రాజెక్టుగా సంగారెడ్డి జిల్లాను ఎంపిక చేశామని, త్వరలో అన్ని జిల్లాల్లో హెల్త్ కార్డుల పంపిణీ ప్రక్రియను పూర్తిచేస్తామని తెలిపారు. ఆదివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, తెలంగాణ రాబోయే రోజులలో హెల్త్ హబ్‌గా మారి దేశానికే ఆదర్శంగా నిలవబోతుందని చెప్పారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన లేజర్ పరికరాలు చర్మ వైద్యరంగంలో కొత్త శకానికి నాంది పలుకుతాయని ఆయన పేర్కొన్నారు.

### బాణసంచా తయారీ ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు..

విరుధునగర్: తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. సాత్తూరు సమీపంలోని బాణసంచా తయారీ కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించి 19 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన వివరాల ప్రకారం.. ఫ్యాక్టరీలో కార్మికులు బాణసంచా తయారు చేస్తుండగా రసాయనాలు కలుపుతున్న సమయంలో మంటలు చెలరేగి వరుస పేలుళ్లు సంభవించాయి. పేలుడు ధాటికి ఫ్యాక్టరీలోని పలు గదులు దెబ్బతిన్నాయి. మృతుల్లో పలువురు మహిళా కార్మికులు ఉన్నట్టు తెలుస్తోంది. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. క్షతగాత్రులను విరుధునగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. బాణసంచా యూనిట్ గోవందనల్లూరుకు చెందిన ముత్తు మాణిక్యం అనే వ్యక్తికి చెందినదిగా తెలుస్తోంది.

**ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం**

బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో ఫోనులో మాట్లాడారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రులు రామచంద్రన్, తంగమ్ తెన్నరసును ఆదేశించారు.

# ఏపీలో దారుణం..

- హాస్పిటల్ బెడ్‌పై బాలింతను చంపిన భర్త

అమరావతి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. హాస్పిటల్‌లో ప్రసవించి బెడ్‌పై ఉన్న భార్యను భర్త దారుణంగా కత్తితో పొడిచి చంపాడు. జిల్లాలోని ఎమ్మిగనూరు మండలం గుడెకల్ గ్రామానికి చెందిన రామయ్య భార్య నరసమ్మ శనివారం హాస్పిటల్‌లో ప్రసవించింది. ఈ విషయం తెలుసుకున్న భర్త ఆదివారం ఆసుపత్రికి వచ్చి ఆమెను పరామర్శించి వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెను పొడిచి పారిపోయాడు. తీవ్రంగా గాయపడ్డ నరసమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి ఆసుపత్రిలో సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్నారు. అయితే నరసమ్మ గత కొంతకాలంగా భర్తకు దూరంగా ఉంటుండంతో ఆమెపై కక్ష పెంచుకుని దారుణానికి ఒడిగట్టి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

### అత్తాపూర్ ఆర్డీవోకు

# నెల రోజుల జైలు శిక్ష

రంగారెడ్డి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

కోర్టు ఆదేశాలను ధిక్కరించిన అత్తాపూర్ ఆర్డీవోకు నెల రోజుల జైలు శిక్ష పడింది. రంగారెడ్డి జిల్లా పెద్ద షాపూర్లో సర్వే నంబర్ 172-183 లలో 74 ఎకరాల సీలింగ్ ల్యాండ్ భూ వివాదంలో కోర్టు ఉత్తర్వులు అమలు చేయలేదని యూసుఫుద్దీన్ హైకోర్టులో పిటిషన్ వేసారు. విచారణ జరిపి, సూచించిన సమయానికి ఉత్తర్వులు జారీ చేయలేదని అత్తాపూర్ ఆర్డీవోకు కోర్టు ధిక్కరణ కింద నెల రోజుల జైలు, రూ.2వేల జరిమానా హైకోర్టు విధించింది. జరిమానా చెల్లించకుంటే 2వారాలు శిక్ష పొడిగించాలని ఆదేశాలు జారీ చేసింది. అప్పిల్కు వీలుగా తీర్పు అమలును 2 వారాలు నిలిపివేసింది.






### బైకును తప్పించబోయి..

# పెళ్లి ట్రాక్టర్ బోల్తా

చాగలమర్రి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

చాగలమర్రి మండల పరిధిలోని శెట్టివీడు గ్రామ సమీపంలో రాత్రి ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి పెళ్లి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సంఘటనలో సుమారు 15 మంది గాయపడ్డారు. గొడుగునూరు గ్రామస్తులు కడప జిల్లా దువ్వూరు మండలం నారాయణ పల్లె గ్రామంలో జరుగుచున్న మల్లి పెండ్లి కార్యక్రమానికి ట్రాక్టర్లో సుమారు 30 మంది పైగా వెళుతుండగా ఎదురుగా వస్తున్న మోటార్ బైక్ ను తప్పించబోయి అదుపుతప్పి పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. రోడ్డుపైన ఆరబోసిన మొక్కజొన్న పంట విత్తనాలు ఉండడంతో ఒక పక్కనే రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన జరిగింది. దస్తగిరమ్మ, వలి, మస్తానమ్మ, కాలు విరగగా, బుజ్జి, మౌలాలి, రియాజ్, దస్తగిరి, లకు చెయ్యి విరిగింది. ఈ సంఘటనలో బైక్ పై వస్తున్న గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్యాలపాడు గ్రామానికి చెందిన ముహీద్ లకు గాయాలయ్యాయి. గాయపడిన వారంతా స్థానిక కేరళ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాళ్లు చేతులు విరిగిన వారిని మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు.చాగలమర్రి ఎస్సై రాజారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### మాదకద్రవ్యాల మత్తులో రెచ్చిపోయిన యువకుడు

విజయనగరం, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

రాజాంలో గంజాయి సేవించిన యువకుడు ఇతరులపై కర్కశంగా దాడికి దిగాడు. గత రాత్రి శ్రీనివాస కాలనీలోని మురళి అనే వ్యక్తి గంజాయి మత్తులో వీరంగం సృష్టించాడు. కుటుంబ సభ్యులతో గొడవపడుతున్న మురళీని అడ్డుకున్న కిరణ్పై బ్లేడుతో దాడి చేసారు. దాంతో కిరణ్ శరీరమంతా రక్త గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు మురళిపై కేసు నమోదు చేసారు.

### తప్పుడు పోస్టులపై వైఎస్ భారతీరెడ్డి లీగల్ నోటీసులు

విజయవాడ, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

వైఎస్ జగన్ భార్య భారతీ రెడ్డి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా థింక్ ఆంధ్ర, ఎం9 తప్పుడు కథనాలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు ఆమె లీగల్ నోటీసులు పంపించారు. గూగుల్, మెటా, ఎక్స్, యూట్యూబ్లకు వైఎస్ భారతీరెడ్డి నోటీసులు ఇచ్చారు. తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్న థింక్ ఆంధ్ర, ఎం9 న్యూస్లకు కూడా నోటీసులు ఇచ్చారు. తక్షణమే ఆ కథనాలను, పోస్టులను తొలగించాలి. ఆ కథనాలు వ్యాప్తి చేస్తున్న అకౌంట్లను బ్లాక్ చేయాలి. తప్పుడు కథనాలపై బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆమె పేర్కొన్నారు.

### మంగ్లీని సినిమా ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 19:

సింగర్ మంగ్లీపై మా అసోసియేషన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్కు తెలంగాణ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సంపత్ నాయక్ పిర్యాదు చేసారు. సంపత్ నాయక్ మాట్లాడుతూ మంగ్లీ ని సినిమా ఇండస్ట్రీ నుండి బహిష్కరించాలి. మంగ్లీ పై నమోదైన కేసు దర్యాప్తు అయ్యే వరకు తాత్కాలికంగా బ్యాన్ చేయాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బహిష్కరించాలని అన్నారు. మంగ్లీ ప్రమేయం పై త్వరలో ఆధారాలు బయటపెడతాం. గిరిజన ఆడబిడ్డ అంటున్న మంగ్లీ బాధితుల కోసం బయటికి రావాలి. రామావత్ మధు, మంగ్లీ మధ్య సంబంధాలు ఏంటి.. ఈ మోసంలో వారి ప్రమేయం ఏంటో ఆధారాలతో సహా బయటపెడతాం. బాధితులను మీడియా ముందుకు రావద్దంటూ బెదిరిస్తున్నారు.



## నాగినేనిపల్లిలో మానవత్వం చాటుకున్న ప్రజాప్రతినిధులు

### పేద యువతి వివాహానికి రూ. 10,000 ఆర్థిక సాయం

యాదాద్రి భువనగిరి జిల్లా/ వార్త వేదిక సూర్య:-

ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచి నాగినేనిపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు తమ ఉదారతను చాటుకున్నారు. బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కుమార్తె వివాహం సందర్భంగా, సర్పంచ్ మరియు ఇతర సభ్యులు కలిసి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వారి వివాహ వేడుకకు 'ఆడపడుచు కట్నం' కింద మొత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇందులో గ్రామ సర్పంచ్ బట్కిర్ బీరప్ప-జ్యోతి రూ. 5,000,ఉప సర్పంచ్ దయాకర్ రెడ్డి రూ. 3,000,వార్డు సభ్యులు సల్ల నరసింహ రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు.నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులపై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు మరియు వధూవరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీదల బస్తీలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ డా.హేమ

సికింద్రాబాద్, ఏప్రిల్ 19(వార్త వేదిక సూర్య)



స్థానిక ప్రజల నుంచి అందిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ డా.హేమ సామల ఆదివారం బీదల బస్తీ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య, ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్త, పారిశుద్ధ్య లోపాలపై ఆమె దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల సమస్యలను విన్న డా. హేమ గారు వెంటనే స్పందించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. బస్తీ అంతటా తిరిగి డ్రైనేజీ కాలువలు పరిశీలించడంతో పాటు చెత్త నిర్వహణలో ఉన్న లోపాలను గుర్తించారు. ముఖ్యంగా నిల్వ నీరు, దుర్వాసన కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంబంధిత మున్సిపల్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఆమె, సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. డ్రైనేజీ లైన్లను వెంటనే శుభ్రం చేయడం, చెత్తను తరచుగా తొలగించేలా చర్యలు తీసుకోవడం, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును మెరుగుపరచాలని స్పష్టం చేశారు.అదేవిధంగా, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మళ్లీ రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని, అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్రాంగాన్ని వినియోగించాలని అధికారులను సూచించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.స్థానిక ప్రజలతో మాట్లాడిన డా. హేమ గారు, వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తనవంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేస్తానని తెలిపారు.

## ఆకాశమే హద్దుగా ఎదగాలి..

### మీ కలల బాటను మీరే నిర్మించుకోవాలి! : స్పీకర్ రాము

### - సేవా భారతీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు కెరీర్ మార్గదర్శనం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ) :



కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమించండి అన్న అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకుంటూ, విద్యార్థినుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే లక్ష్యంతో సేవా భారతీ స్వచ్ఛంద సంస్థ ఒక అద్భుతమైన ముందడుగు వేసింది. సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన'కిశోరి వికాస్ యోజన'లో భాగంగా ఆదివారం పద్మశాలిపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా జరిగిన కెరీర్ మార్గదర్శక సదస్సు విద్యార్థినుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న రాము విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. పరిస్థితులు ఎలా ఉన్నా, పట్టుదల ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చు అని పిలుపునిచ్చారు. కేవలం మార్కుల కోసమే చదవకుండా, మనకున్న ఆసక్తులను గుర్తించి సరైన రంగంలో స్థిరపడాలని ఆయన హితబోధ చేశారు. నేటి ఆధునిక ప్రపంచంలో బాలికలకు ఉన్న అపారమైన అవకాశాలను ఆయన కళ్లకు కట్టినట్లు వివరించారు. అలాగే కోర్సులు, కళాశాలలు మరియు ఉపాధి అవకాశాలపై స్పష్టమైన సమాచారం అందించారు. నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం కల్పించడంతో విద్యార్థినుల సందేహాలు నివృత్తి అయ్యాయి. ఈ కార్యక్రమంలో 70కి పైగా విద్యార్థినులు పాల్గొనగా, 15 మంది వాలంటీర్లు సేవలు అందించారు.ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.బాలికల సాధికారతతోనే దేశం అభివృద్ధి సాధ్యం అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# మోటకొండూరులో మురుగుమయం

### రోడ్లపై నరకప్రాయం!

### అండర్ డ్రైనేజీ నిర్మించాల్సిందే సిపిఎం డిమాండ్



మోటకొండూరు,ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):-

మోటకొండూరు పట్టణ కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ఇండ్ల నుండి వచ్చే మురుగు నీరు నేరుగా రోడ్లపైకి చేరి గుంతలమయంగా మారుతోందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు ధ్వజమెత్తారు. ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో మోటకొండూరు నుండి వర్టూరుకు వెళ్లే దారిలో, కట్టే మిషన్ సమీపంలో నీటితో నిండిన గుంతలను ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీ లేకపోవడంతో ఇంకుడు గుంతలు నిండి మురుగు నీరు బీటీ రోడ్లపైకి ప్రవహిస్తోందని ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రోడ్లు పాడైపోయి ప్రజలు, రైతులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గుంతల్లో నిల్వ ఉన్న నీటి వల్ల దోమలు, ఈగలు వ్యాపించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వెంటనే అన్ని వార్డుల్లో అండర్ డ్రైనేజీ నిర్మించాలని, మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక బస్టాండ్ ఆవరణలో మురుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వెంటనే రిపేర్ చేయించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వడ్డేబోయిన మహేందర్, సహాయ కార్యదర్శి చెరుకు అనిల్, తాడబోయిన కిష్టయ్య, సంగు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బుల్కాపూర్ నాలా పనుల్లో గందరగోళం




### - ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారా?

### - టెండర్ ఒకటి... పనులు మరొకటి

### - మణికొండ బీఆర్ఎస్ నేతల ఘాటు విమర్శలు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ) :

ప్రజల అవసరాల కోసం చేపట్టిన పనులు, చివరికి ప్రజలకే ప్రమాదంగా మారుతున్నాయా? పంచవటి కాలనీ సమీపంలోని బుల్కాపూర్ నాలా / పాండెన్వాగు పనులను పరిశీలించిన మణికొండ బీఆర్ఎస్ నాయకులు ఇదే ప్రశ్నను లేవనెత్తారు.

వర్షపు నీరు, మురుగు నీటి పారుదల కోసం భారీ టెండర్లు పిలిచినా, స్థలంలో మాత్రం కేవలం మురుగు నీటి డ్రైనేజీ పనులే సాగుతున్నాయని వారు తీవ్రంగా ఆక్షేపించారు. "బాక్స్ డ్రైన్ చేయాల్సిన చోట ఓపెన్ డ్రైన్ ఎందుకు?" అని ప్రశ్నిస్తూ, ఇది ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు.సమగ్ర మార్కెట్ కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని కాంట్రాక్టర్ కార్యాలయంగా మార్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆర్టీఐకి సమాధానం లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.నివాస ప్రాంతం మధ్యలోనే రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు శబ్దం, ధూళి కాలుష్యంతో నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.

రూ.90 కోట్ల విలువైన ప్రాజెక్టును అనుభవం లేని సంస్థకు అధిక వాటాతో అప్పగించడం వెనుక ఉన్న అసలు కారణాలేమిటని ప్రశ్నించారు. "ప్రజల డబ్బుతో ప్రయోగాలా?" అంటూ అధికారులపై తీవ్ర విమర్శలు గుప్పించారు.పనుల ప్రదేశంలో వివరాల బోర్డులు లేకపోవడం కూడా ప్రజలను మభ్యపెట్టే చర్యగా పేర్కొన్నారు. వరద నీటి నివారణపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం భవిష్యత్తులో భారీ ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు."ఇప్పటికైనా అధికారులు మేల్కొనాలి. ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే ఆగ్రహం మరింత పెరుగుతుంది" అని బీఆర్ఎస్ నాయకులు





హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, భాను చందర్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, రమణ మూర్తి, నూకల మంజు, దేవి ప్రియ, యాలల కిరణ్, ఆరిఫ్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీగూడ లో హిందూ మహాసమ్మేళన్‌కు విశేష స్పందన



### - సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత : పూజ్యశ్రీ రవికాంత్ శర్మ

### - సేవా భారతి విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడలో శ్రీ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన హిందూ మహాసమ్మేళన్ కార్యక్రమం భక్తి, ఉత్సాహ వాతావరణంలో ఘనంగా జరిగింది. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి పూజ్యశ్రీ రవికాంత్ శర్మ, భాగ్యనగర్ కుటుంబ ప్రమోదక్ చెవ్వ మహేష్, విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వారు ఆర్ఎస్ఎస్ సంస్థ శతాబ్ది ప్రస్తావనను ప్రస్తావిస్తూ, హిందూ మహా సభ విశిష్టత, సమాజంలో దాని పాత్రపై విస్తృతంగా వివరించారు. హిందూ సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షిం చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా స్థానిక సేవా భారతి విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, సాంప్రదాయ కళారూపాలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థుల ప్రతిభకు హాజరైన అతిథులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీ ఆడికే మహేందర్, వాడికే జనార్ధన్, ఎం. విజయ్ కుమార్, డాక్టర్ మల్లికార్జున్, బి. శ్రీనివాస్, నర్సింగ్ రావు, శశైలం, భరత్ కుమార్, పెన్ శ్యామ్ కుమార్, రవీందర్, పృథ్విరాజ్, శివశంకర్, విఘ్నేశ్వరులు .అలాగే లక్ష్మీగూడ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మల్లికార్జున నగర్, అడ్జికే వన్ టూ బాంబే కాలనీ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

### - గాజుల నరేష్ యాదవ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య )

రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని గాజుల నరేష్ యాదవ్ సూచించారు. వడదెబ్బ వంటి ప్రమాదాలను తేలికగా తీసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.ఎండకాలంలో శరీరంలో నీటి లోపం రాకుండా తరచూ నీరు, మజ్జిగ వంటి ద్రవాలు తీసుకోవాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ఎండలో బయటకు వెళ్లకుండా ఉండాలని, వెళ్లాల్సి వస్తే తలకు టోపీ లేదా గుడ్డతో రక్షణ తీసుకోవాలని తెలిపారు. అలాగే తేలికపాటి, సడలిన దుస్తులు ధరించడం ద్వారా శరీరానికి ఉపశమనం కలుగుతుందని చెప్పారు.ప్రత్యేకంగా నిర్మాణ కార్మికులు, రోడ్డు పనులు చేసే వారు వంటి ఎండలో పనిచేసే కార్మికులు మధ్య మధ్యలో విరామాలు తీసుకుంటూ, నీరు ఎక్కువగా తీసుకుంటూ జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.ప్రజలందరూ మీ ఆరోగ్యం -- మీ బాధ్యత అనే భావనతో జాగ్రత్తగా ఉండి, సురక్షితంగా జీవించాలని గాజుల నరేష్ యాదవ్ పిలుపునిచ్చారు

## పొదుపుతోనే సామాన్యుల ఆర్థిక ప్రగతి:

### ఘనంగా ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం 17వ మహాసభ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య )





పొదుపు అనేది ఆర్థిక ప్రగతికి తొలి మెట్టు అని, క్రమశిక్షణతో కూడిన పొదుపుతోనే సామాన్య కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. కమలేష్ కుమార్, ఎం. శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ప్రశాంత్ కాలనీలో నిర్వహించిన పొదుపు సంఘం 17వ మహాసభ కార్యక్రమం సభ్యుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 11 గంటలకు "జయ జయహే తెలంగాణ" గీతాలాపనతో సభను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2009లో స్వల్ప సంఖ్యలో సభ్యులతో ప్రారంభమైన ఈ సంఘం, నేడు 186 మంది సభ్యులతో ఒక మహా శక్తిగా ఎదిగిందని హర్షం వ్యక్తం చేశారు. సభ్యులు ప్రతి నెలా పొదుపు చేస్తూ, అత్యవసర సమయాల్లో బయట అప్పుల కోసం తిరగకుండా, సంఘం ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు పొందుతూ ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతున్నారని తెలిపారు. అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన వార్షిక కార్యదర్శి నివేదికను సభ్యులకు చదివి వినిపించారు.

ఈ మహాసభలో మానవీయత చాటుకుంటూ, సంఘంలో 60 ఏళ్లు నిండిన వృద్ధ సభ్యులకు నగదు రూపంలో పింఛన్లను అందజేశారు. వృద్ధాప్యంలో వారికి ఈ చిన్న సాయం ఎంతో కొండంత అండగా నిలుస్తుందని సభ్యులు కొనియాడారు. అనంతరం సభ్యులందరికీ ప్రత్యేక బహుమతులు పంపిణీ చేశారు. సంఘం అభివృద్ధిపై సభ్యులు ఇచ్చిన పలు సూచనలను కార్యవర్గం స్వీకరించింది. సభ ముగిసిన తర్వాత విచ్చేసిన వారందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యవర్గం ప్రతినిధులకు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు కె. గణేష్, సిద్ధం శ్రీనివాస్, కె. రవీందర్ రెడ్డి, ఎన్. నర్సింహా, ఎం. మల్లేష్, పి. వెంకటేష్, డి. ఆంజనేయులు, మల్లిఖార్జున్ గౌడ్, ఎస్. శ్రీకాంత్, కె. శ్రీనివాస్, అమర్ కుమార్, ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు

## హరీష్ గౌడ్ చొరవతో

## వాహనదారులకు తప్పిన తిప్పలు

## వర్షాకాలంలోపు సీసీ రోడ్డు వేయాలని అధికారులకు విన్నపం





మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ) :

హైదర్షాకోట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలను కలిపే ప్రధాన లింకు రోడ్డు అధ్వాన్నంగా మారడంతో, స్థానిక నాయకులు హరీష్ గౌడ్ తన సొంత నిధులతో తాత్కాలిక పునరుద్ధరణ పనులు చేపట్టారు. డివిజన్-123 పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీ, సాయి బాలాజీ నగర్, ఇండస్ వ్యాలీ, ఇందిరా నగర్, యాదయ్య నగర్ మరియు చంద్రయ్య నగర్ కాలనీలను కలిపే ఈ రహదారి గుంతలమయంగా మారి వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికుల ఇబ్బందులను గమనించిన హరీష్ గౌడ్, తక్షణమే స్పందించి తన సొంత ఖర్చుతో మొరం వేయించి రోడ్డును చదును చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభం కాకముందే ఈ లింకు రోడ్డుకు శాశ్వత సీసీ రోడ్డు నిర్మించాలని రాజేంద్రనగర్, బండ్లగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మరియు డీఈ యాదయ్య ని ఫోన్లో కోరినట్లు తెలిపారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన హరీష్ గౌడ్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో ఏసీఎఫ్ ప్రెసిడెంట్ వినయ్ రెడ్డి మరమ్మత్తు పనులను సందర్శించారు. రోడ్డు పరిస్థితిని సమీక్షించిన ఆయన, కాలనీ వాసుల సౌకర్యార్థం తన వంతు సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైదులు, రాజు, లక్ష్మీనారాయణ, గోపాల్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి బరిలో నిలిచేందుకు నేను సిద్ధం

### : యువ నాయకుడు బొల్లు సంజయ్ కుమార్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ) :

రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ గనుక ఖరారైతే తాను పోటీకి సిద్ధంగా ఉన్నట్లు యువ నాయకుడు బొల్లు సంజయ్ కుమార్ (బంటి) వెల్లడించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన రాజకీయ ఆకాంక్షను మరియు భవిష్యత్ కార్యాచరణను పంచుకున్నారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సంజయ్ కుమార్, అప్పటి నుండి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మార్గదర్శకత్వంలోనే నడుస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు కుడిభుజంగా ఉంటూ, ఆయన సూచించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిబద్ధతతో అమలు చేస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్యే ఆశీస్సులు తనపై ఎల్లప్పుడూ ఉంటాయని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు మరింత సేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అధ్యక్షునిగా 4 ఏళ్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 6 ఏళ్ల పాటు విద్యార్థి విభాగంలో కీలకంగా వ్యవహరించారు. పార్లమెంట్ జనరల్ సెక్రటరీగా 4 సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సామాజిక సేవా రంగంలోనూ సంజయ్ కుమార్ చురుగ్గా ఉంటున్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యావకాశాలు కల్పించడం, ఆర్థిక సహాయం అందించడం మరియు స్థానిక దైవ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమ వుతున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకే తాను ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## పులిజాల నర్సింహా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య):-



దేవరకొండ పట్టణం లోని 13 వ వార్డ్ కౌన్సిలర్ పులిజాల జానీ తండ్రి పులిజాల నర్సింహా దిన కర్మ లో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్‌లి

ఆయన వెంట పార్టీ నాయకులూ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ , సినియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, పార్టీ కౌన్సిలర్లు కేతావత్ రూప్లా నాయక్ , పొట్ట మురళి, కేతావత్ హరిలాల్ నాయక్ , ూని బురాన్, ముదిగొండ హరిదాస్ , నేనావత్ జైపాల్ , నేనావత్ నాగార్జుననాయక్ ,గుండాల శివ , నిరంజన్ , రాజా నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్‌లో 'ఎకోరైజ్' నివాస ప్రాజెక్టుకు భూమిపూజ





### చినజీయర్ స్వామి మంగళాశాసనాలతో ప్రారంభం


### శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ ప్రతిష్ఠాత్మక నిర్మాణం.. 5.24 ఎకరాల్లో సకల సౌకర్యాలు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ ప్రాంతంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్' నిర్మించనున్న ప్రతిష్ఠాత్మక నివాస ప్రాజెక్ట్ 'ఎకోరైజ్'కు ఆదివారం వైభవంగా అంకురార్పణ జరిగింది. పరమపూజ్యులు శ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య సమక్షంలో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చినజీయర్ స్వామి భక్తులనుద్దేశించి మాట్లాడుతూ, మనిషికి ప్రశాంతమైన నివాసం ఎంతో అవసరమని, మనసుకు ఆహ్లాదాన్నిచ్చే వాతావరణంలో ఇళ్ల నిర్మాణం జరగడం శుభసూచకమని అన్నారు. పరశురామ జయంతి, అక్షయ తృతీయ వంటి పుణ్య ఘడియల్లో ఈ కార్యానికి శ్రీకారం చుట్టడం విశేషమని ఆయన ఆశీర్వదించారు. అనంతరం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, విలాసవంతమైన నివాసాలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. సుమారు 5.24 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టులో 516 యూనిట్లు మాత్రమే నిర్మిస్తున్నామని, తద్వారా తక్కువ జనసాంద్రతతో ప్రశాంతమైన జీవనం సాధ్యమ వుతుందని వివరించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో విద్య, వైద్య సదుపాయాలు కూడా చేరువలోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. లాంచింగ్ సందర్భంగా పరిమిత కాలం పాటు ప్రత్యేక ధరలు అందుబాటులో ఉంటాయని, దక్షిణ హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ కారిడార్‌లో సొంతింటిని కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

# ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నాంపల్లి చంద్రమౌళి ఎన్నిక





నాంపల్లి ఏప్రిల్ 19(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ప్రజానాట్యం మురళి రాష్ట్ర 3వ మహాసభలు ఏప్రిల్ 15 16 17 తేదీల్లో హైదరాబాద్ రవీంద్రభారతిలో అత్యంత ఉత్సాహపూరితంగా తెలంగాణ జానపద సంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి గారిని తిరిగి మూడోసారి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రజానాట్యమండలి ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై మహిళల సమస్యలపై నిరంతరం కళ కళ కోసం కాదు కళ ప్రగతి కోసం ప్రజా చైతన్యం కోసం అనే నినాదంతో ముందుకుతుందని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో వేలాదిమంది జానపద వృత్తి కళాకారులు ఉన్నారని వాళ్ల పరిస్థితిలో దారుణంగా మారాయని ఆదరణకు నోచుకోక బతికేల్ల తీస్తున్నారని ప్రభుత్వాలు మారిన ఏదో కొంతమందికి ఉద్యోగాలంటూ ఆశ చూపిస్తూ వేలాదిమంది కళాకారుల బతుకులపై దాడి జరుగుతుందని ఆయన అన్నారు కళాకారులు మన హక్కుల కోసం పోరాటంలో ముందుండాలని అన్నారు జానపద కళాకారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు ఇవ్వాలని బస్సు పాసులు రైలు పాసులు ఫ్రీగా ఇవ్వాలని ఆయన అన్నారు జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి ఏర్పాటు చేయాలని డిమాండ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై బాటలై పాటలు మతోన్మాదంపై మరింత తీవ్రతరం చేసే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చైతన్యవంతం చేయడానికి ప్రజానాట్యమండలి దళాలను తయారు చేసుకుంటూ ముందుకెళ్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ భవిష్యత్తులో కళాకారుల వర్క్ షాప్ లో శిక్షణలు నిర్వహించి ముందు ముందుకే వెళ్తుందని కళాకారులపై కవులపై పలు తీర్మానాలు చేసి ముందుకెళ్తామని తీర్మానాలు చేశారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు నాంపల్లి ప్రజాసంఘాలు నాయకులు సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వాషిపాక ముత్తిలింగం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామవత్ కవితలిలలిత, శివ శంకర్ తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసే తెలియజేశారు



## దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తౌఫీక్ పెద్దనాన్న సమీ అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధాకరం

దేవరకొండ ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య):-

ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ వెంటనే వారి నివాసానికి చేరుకుని, సమీ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బియర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీల్యానాయక్ , మండల పార్టీ అధ్యక్షులు టి.వి.ఎన్.రెడ్డి, కౌన్సిలర్లు రూప్ల నాయక్ పొట్ట మురళి , ఎస్.కె. బురాన్ , హరిదాసు హరి నాయక్ , నాగు, గణేష్ గారు, జైపాల్ నాయక్ నాగార్జున రాజు మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము



దేవరకొండ పట్టణానికి చెందిన ఎం ఏ సమీ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలో సమీ మృత దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, జనీబాబ, తౌఫిక్ ఖాద్రీ, పగిడిమర్రి సతీష్ తదితరులు ఉన్నారు

దేవరకొండ పట్టణానికి చెందిన మాజి కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తౌఫిఖ్ గారి పెద్ద నాన,తన ఆప్తీయ మిత్రులు సమీ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ వారి ఇంటికి చేరుకోని సమీ పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ నాకు రాజకీయంగానే కాకుండా నన్ను తన సోదరుడిగా బావించేవారని గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి , కౌన్సిలర్స్ రూప్ల నాయక్,పొట్ట మురళి, ఎస్ కె ,బురాన్, హరిదాసు,హరి నాయక్,నాగు, గణేష్, జైపాల్ నాయక్, నాగార్జున,రాజ, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య):-



దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన పల్స కాటం గౌడ్ గారి తమ్ముడి వివాహ వేడుకలలో భాగంగా దేవరకొండ పట్టణం లోని సాయి రమ్య ఫంక్షన్ లో వివిహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దీ=ూ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్. ఆయన వెంట రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ , మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి శుభాష్ గౌడ్ ,కౌన్సిలర్ పొట్ట మురళి,కేతావత్ హరిలాల్ నాయక్ , నేనావత్ జైపాల్ , నేనావత్ గణేష్ , ముదిగొండ హరిదాస్ , నేనావత్ నాగార్జున , నిరంజన్ , రాజా నాయక్ , తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 19 ( వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య పంక్షన్ హాల్ లో జరిగిన తాటికోల్ గ్రామానికి చెందిన పల్స కాటం గౌడ్ గారి తమ్ముడి వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్, బొడ్డు మల్లేష్,పాషా,ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన పల్స కాటం గౌడ్ గారి తమ్ముడి వివాహ వేడుకలలో భాగంగా దేవరకొండ పట్టణం లోని సాయి రమ్య ఫంక్షన్ లో వివిహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఆయన వెంట రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ , మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి శుభాష్ గౌడ్ ,కౌన్సిలర్ పొట్ట మురళి,కేతావత్ హరిలాల్ నాయక్ , నేనావత్ జైపాల్ , నేనావత్ గణేష్ , ముదిగొండ హరిదాస్ , నేనావత్ నాగార్జున , నిరంజన్ , రాజా నాయక్ , తదితరులు పాల్గొన్నారు

సంచిక: 324 వార్త వేదిక సూర్య హైదరాబాద్ సోమవారం, ఏప్రిల్ 20, 2026



## కొండమల్లేపల్లి లో మాజీ మంత్రి హరీష్ రావుకు కార్యకర్తల ఘన స్వాగతం

నల్లగొండ జిల్లా దేవరకొండ

టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు నల్లగొండ జిల్లా గుర్రంపోడు లో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమానికి వెళుతూ కొండమల్లేపల్లిలో కొద్దిసేపు ఆగారు.. కొండమల్లేపల్లి పాల కేంద్రం గెస్ట్ హౌస్ వద్ద టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హరీష్ రావుకు శాలువాలతో సన్మానించి పుష్ప గుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు. కార్యకర్తలకు అభివాదం చేస్తూ గుర్రంపోడు లో నిర్వహిస్తున్న కార్యకర్తల సమావేశానికి వెళ్లారు..

# సాంకేతిక విద్య -- ప్రగతికి బాట

### తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ ఎస్సీ ఎస్టీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మీసాల సైదులు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య )




రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి. ఎస్. ఆర్) నిధుల ద్వారా లాబొరేటరీలు, మౌలిక వసతులు, ఫేస్‌లిఫ్టింగ్, మరమ్మత్తు పనులు చేపడుతున్నారని తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ ఎస్సీ, ఎస్టీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మీసాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంతేకాకుండా, ఏ . ఐ.సి.టి.ఈ అనుమతులతో టెక్నికల్ కమిషనర్, ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ మార్గదర్శకత్వం లో, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరం నుంచే కొత్త కోర్సులు ప్రారంభం కానున్నాయని అన్నారు. దాదాపు ఐదు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, శాఖాధిపతి (హెచ్. ఓ. డి) పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నారని పేర్కొన్నారు. బి సి, ఎస్. సి, ఎస్ . టి, మహిళా హాస్టళ్లను సంబంధిత వెల్ఫేర్ శాఖలు అందిస్తున్నాయి. అందువల్ల విద్యార్థులు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సాంకేతిక విద్యను అభ్యసించి, త్వరగా ఉద్యోగ అవకాశాలు పొందగలరని,కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నారని చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరు పాలిటెక్నిక్‌లో చేరాలని సూచించారు. (పాలీసెట్– 2026) చివరి తేదీ: 20–04–2026

తల్లిదండ్రులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మరిన్ని వివరాల కోసం సమీప పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

# ఇరిగి బొందయ్య కుటుంబానికి 30,000/- రూపాయలు ఆర్థిక సహాయం

దేవరకొండ ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ):-



చింతకుంట్ల గ్రామానికి చెందిన ఇరిగి బొందయ్య గత శనివారం మరణించడం జరిగింది ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి, బొందయ్య కొడుకు అయిన ఇరిగి నాగేష్ గారికి 30,000/– శ్రీనివాస్ రెడ్డి మరియు దూదిపాల వేణుధర్ రెడ్డి ఆర్థిక సహాయం చేసి భరోసా కల్పించడం జరిగింది.. బొందయ్య తన చివరి శ్వాస వరకు ట్రాక్టర్ డ్రైవర్ వృత్తిని జీవనాధారంగా చేసుకొని కుటుంబం కోసం పాటు పడ్డారని డాక్టర్ వేణుధర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డు మెంబర్ కలగోని రమేష్, శవ్వ మదార్,ఎదుళ్ళ ఎల్లయ్య, ఎదుళ్ళ కృష్ణయ్య, ఎదుళ్ళ యేసయ్య, ఎదుళ్ళ గోవింద్, పంది నాగేష్, ఎదుళ్ళ బుచ్చయ్య పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### - జెర్రిపోతుల ధనంజయ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు

నాంపల్లి చండూరు ఏప్రిల్ 19(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా చండూరు మండలం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జెర్రిపోతుల ధనంజయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఆదివారం చండూరు మండల కేంద్రంలోహమాలీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల మంది హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి,హమలీలను మోసం చేసిందని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ,ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు భద్రత సౌకర్యాలు కల్పించాలని,కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, పని కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు. కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. బ్రిటిష్ కాలం నాటి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్పు చేయడం దుర్మార్గమన్నారు.

పని ప్రదేశాలలో కార్మికులకు మంచినీరు,టెంటులను,ఏర్పాటు చెయలని, ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు కూలీ రేట్లను పెంచాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు విధివిధానాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లి మే 1న కార్మిక దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని, కార్మికులు తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయం కృష్ణయ్య, గోల్గూరి నాగరాజు, వెంకన్న, సాయి,ఆకాష్, అంజి, శివ, నగేష్, బిక్షం, పిట్టల అంజి, లింగస్వామి, గాలెంక రామ్మూర్తి, కావలి వెంకన్న, నరసింహ, పిట్టల అంజి, బిక్షం,గాలెంక నరేష్, పాశం శేఖర్, జగన్ పాల్గొన్నరు.

# ఏ.ఐ.కే.ఎం.ఎస్ నల్లగొండ జిల్లా 11 వ మహాసభను జయప్రదం చేయండి



### అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా నాయకులు వేముల శంకర్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య )

ఈ నెల 22 న శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామంలో జరిగే అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నల్లగొండ జిల్లా 11 వ మహాసభల కరపత్రం శాలి గౌరారం మండల పరిధి ఊట్కూర్ గ్రామంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా నాయకులు వేముల శంకర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వేముల శంకర్ మాట్లాడుతూ.. దేశంలో రైతు కూలీల సమస్యల పరిష్కారంకై ఏ.ఐ.కే.ఎం.ఎస్ నిరంతరం పోరాటాలను నిర్వహిస్తూందని అన్నారు. దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు చేస్తుందని, రైతు –కూలీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి కార్పొరేట్ అనుకూలంగా చట్టాలను చేస్తుందని అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి డెబ్బై ఏండ్లు గడుస్తున్నా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని అన్నారు. కూలీల శ్రమకు తగిన వేతనం నేటికీ అందడం లేదని దుయ్యాబట్టారు. రైతు పండించిన పంటకు రైతే గిట్టుబాటు ధర నిర్ణయించే రోజుకోసం ఏ.ఐ.కే.ఎం.ఎస్ పోరాడుతున్నదని అన్నారు. అందులో భాగంగా ఈనెల 22న శాలి గౌరారం మండలం ఇటుకల పహాడ్ గ్రామంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలనీ, ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి రైతు కూలీ ప్రతినిధులు హాజరువుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే యం ఎస్ నాయకులు బండారు వెంకన్న,వేముల సోమయ్య, సైదుల లింగయ్య, వేముల అంజయ్య, రావుల సైదులు, యానాల యాదగిరి రెడ్డి, భూపతి శీను, రావుల సైదులు, వేముల అంజయ్య, అక్కెనపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 22 న ఇటుకలు పహాడ్ లో జరిగే ఏ.ఐ.కే.ఎం.ఎస్ నల్లగొండ జిల్లా 11వ మహాసభను జయప్రదం చేయండి : గంగనబోయిన వీరాంజనేయులు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య )

ఈ నెల 22 న శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామంలో జరిగే అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నల్లగొండ జిల్లా 11 వ మహాసభల కరపత్రం కట్టంగూర్ మండల పరిధి మునుకుంట్ల ఐకేపీ సెంటర్ వద్ద ఏ.ఐ.కే.ఎం.ఎస్ నాయకులు గంగనాబోయిన వీరాంజనేయులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గంగనాబోయిన వీరాంజనేయులు మాట్లాడుతూ.. దేశంలో రైతు కూలీలా సమస్యల పరిష్కారంకై ఏ.ఐ.కే.ఎం.ఎస్ నిరంతరం పోరాటాలను నిర్వహిస్తూందని అన్నారు. దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు చేస్తుందని, రైతు –కూలీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి కార్పొరేట్ అనుకూలంగా చట్టాలను చేస్తుందని అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి డెబ్బై ఏండ్లు గడుస్తున్నా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని అన్నారు. కూలీల శ్రమకు తగిన వేతనం నేటికీ అందడం లేదని దుయ్యాబట్టారు. రైతు పండించిన పంటకు రైతే గిట్టుబాటు ధర నిర్ణయించే రోజుకోసం ఏ.ఐ.కే.ఎం.ఎస్ పోరాడుతున్నదని అన్నారు. అందులో భాగంగా ఈనెల 22 న శాలి గౌరారం మండలం ఇటుకల పహాడ్ గ్రామంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా 11 వ మహాసభలను జయప్రదం చేయాలనీ, ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి రైతు కూలీ ప్రతినిధులు హాజరువుతారని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ ఐ కే యం ఎస్ నాయకులు ఎన్. జలంధర్, సీ హెచ్ వెంకన్న, జీ. రాములు, లింగయ్య, అంజయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ జ్యోతులు పూలే అంబేడ్కర్





### ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి అబ్బాస్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య )

భారతదేశంలో దశాబ్దాలుగా నాటుకొని పోయిన అస్పృశ్యత, అంటరానితనం, సామాజిక దోపిడీ వంటి అసమానతలపై అక్షర యుద్ధం చేసిన జ్ఞాన జ్యోతులు మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి అబ్బాస్ కొనియాడారు. భారత సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే,భారత రాజ్యాంగ పిత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో నిర్వహించిన పూలే అంబేద్కర్ జన జాతర సభకు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పూలే,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రధాన వక్తగా విచ్చేసిన ఎండి అబ్బాస్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ భారతీయ సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం స్థాపనకు శాస్త్రీయ దృక్పథంతో నిరంతరం పోరాడిన మహనీయులు అన్నారు. పూలే విద్యను సామాజిక విముక్తి సాధనంగా భావించి అణగారిన వర్గాల సాధికారతకు పునాది వేయగా, అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంలను సంస్థాగతంగా స్థాపించారన్నారు. ఈ ఇద్దరి ఆలోచనల్లో మానవతావాద సమానత్వం కులవివక్షకు వ్యతిరేక సిద్ధాంతం కీలక స్థానాన్ని పొందాయన్నారు .పూలే సామాజిక సంస్కరణలను ప్రజల్లో చైతన్యంతో ముందుకు తీసుకెళ్లగా, అంబేద్కర్ చట్టబద్ధ మార్గాల ద్వారా హక్కులను స్థిరపరిచారన్నారు. వారి పోరాటం కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా సమగ్ర మానవ సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని కొనసాగించారన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్యలి మాట్లాడుతూ అవమానాలకు గురవుతున్న అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి అక్షరాలను ఆయుధంగా ఎంచుకోని పూలే,అంబేద్కర్ చేసిన పోరాటం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమన్నారు. రాజ్యాంగ పరంగా ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మౌలిక హక్కులు అంబేద్కర్ దృష్టిలో సామాజిక విప్లవానికి బలమైన పునాది అయ్యాయని అన్నారు. ముఖ్యంగా సమానత్వ హక్కు,వివక్షత నిషేధం హక్కు , ఉద్యోగాలలో సమాన అవకాశాలు, అణచివేతకు వ్యతిరేకంగా రక్షణలు వంటి అంశాలు సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆన్నారు. ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించడమే అంబేద్కర్ ఆశయమన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడం ద్వారా మాత్రమే సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించగలమని, ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యతతో పనిచేయాలని వారన్నారు. ప్రముఖ న్యాయవాది దర్శనం నరసింహ మాట్లాడుతూ..మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన మానవ గౌరవ సమానత్వ దృక్పథం భారతీయ సమాజానికి శాశ్వత మార్గదర్శకంగా నిలిచాయన్నారు.. ప్రతి మనిషి పుట్టుకతోనే సమాన హక్కులు, గౌరవం కలిగి ఉండాలని వారు స్పష్టం చేస్తూ, కులం ఆధారంగా ఏర్పడిన అసమానతలను నిర్మూలించడం సమాజ అభివృద్ధికి అత్యవసరమని పేర్కొన్నారు. వర్ణ,కుల ఆధిపత్యాన్ని నిరాకరిస్తూ, మానవ విలువల ఆధారంగా సమాజ నిర్మాణం జరగాలని అన్నారు. నేటి తరానికి వారి ఆలోచనలు కేవలం చరిత్ర కాదు, సమానత్వం, న్యాయం సాధనలో ఆచరణీయ మార్గదర్శక సూత్రాలుగా నిలుస్తున్నాయని జయంతి వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న జన జాతర లు మనకు స్పష్టమైన మార్గనిర్దేశం చేస్తున్నాయన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్నట్టు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. కెవిపిఎస్ ఏర్పడిన నాటి నుండి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, కోనేరు రంగారావు సిఫారసులు, జస్టిస్ పున్నయ్య కమిషన్,దళితులకు మూడెకరాల భూమి స్మశాన వాటికల కోసం, ఇళ్ల స్థలాల కొరకు ఉద్యమాలు చేసి సాధించామని తెలిపారు. నేటికీ కులాంతర వివాహం చేసుకున్న వారిపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతూ హత్యలు చేయడం మానుకోవాలని కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రేమీడాల పరుశరాములు, అంబేద్కర్ వాది గురుకుల ప్రిన్సిపల్ గాదే లింగస్వామి,బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొలగాని పర్వతాలు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడ్ల సైదులు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లెపాక వెంకన్న, జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి బిక్షమయ్య, ప్రమఖ అడ్వకేట్ రజియోద్దీన్, టిఆర్ఎస్ నగర అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, అడ్వకేట్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు గౌడ్, దళిత నాయకుడు భాషాపాక హరికృష్ణ, గాయకుడు రిటైర్ ప్రిన్సిపల్ కత్తుల శంకర్, కవి రచయిత బండారు శంకర్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దండంపల్లి సత్తయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి,కుమ్మరి శంకర్,గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవీందర్, లంబాడా హక్కుల పోరాట నాయకుడు నరేష్ నాయక్, యుటిఎఫ్ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ నరసింహ, దళిత నాయకులు బకరం వెంకన్న, నలపరాజు వెంకన్న కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లన్న, దైద శ్రీను, పెరికే విజయకుమార్, సహాయ కార్యదర్శిలు బొట్టు శివకుమార్,బొల్లు రవీందర్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు దంతాల నాగార్జున,మల్లయ్య, సిఐటియు నాయకులు నలుపరాజు సైదులు, పోలే సత్యనారాయణ, దళిత నాయకులు పెరికే యాదయ్య, పిఎన్ఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె ప్రసాదు ఎస్ఎఫ్ఐ నాయకులు స్పందన మౌనిక నాగలక్ష్మి రజిత లక్ష్మి వాణి రేణుక జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వడగండ్ల వాన



## వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

హైదరాబాద్(వార్త వేదిక సూర్య)

హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లపడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురుస్తోంది. కుత్బుల్లాపూర్ పరిసరాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది.

సికింద్రాబాద్ బోయిన్ పల్లి పరిసర ప్రాంతాలలో వడగళ్ల వర్షం కురిసింది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని వివిధ ప్రాంతాల్లో వడగండ్ల వాన కురుస్తోంది.

కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్‌టీయూ , నిజాంపేట్, కేపీహెచ్‌బీకాలనీ, ప్రగతి నగర్ బాచుపల్లి తదితర ప్రాంతాల్లో సాయంత్రం అకస్మాత్తుగా వడగళ్ల వాన కురిసింది. వేడి వాతావరణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలివానతో పాటు వడగళ్ల వర్షం పడటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు.

ఈ వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉరుములు, గాలులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు సంభవిస్తున్నాయని, వచ్చే కొన్ని గంటలు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చింతల్, పద్మనగర్‌లో గాలి వాన ధాటికి వేర్లతో సహా భారీ వృక్షం కూలింది. చెట్టు దాటికి రెండు కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో రహదారులపైకి వాన నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లోనూ భారీవర్షమే పడింది. కొన్నాళ్లుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న నగరవాసులకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఉక్కపోతతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాతావరణం చల్లబడి ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు స్వాంతన పొందారు.



# 92 మంది భారత భక్తులకు వీసా నిరాకరించిన పాకిస్తాన్

పాకిస్థాన్ లోని పవిత్ర క్షేత్రాలను సందర్శించాలనుకున్న 92 మంది భారతీయులకు అక్కడి ప్రభుత్వం వీసాలు నిరాకరించింది. ఖల్సా సజ్నా దివస్ వేడుకల్లో భాగంగా గురుద్వారా పంజా సాహిబ్‌ను దర్శించుకునేందుకు వీరు సిద్ధమవగా, ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఖల్సా వాక్స్ న్యూస్ పోర్టల్ ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ 92 మంది భక్తుల పేర్ల చివర సింగ్ లేదా కౌర్ లేనప్పటికీ, వీరంతా పది మంది సిక్కు గురువులపై ప్రగాఢ విశ్వాసం ఉన్నవారని ఖల్సా వాక్స్ కథనంలో సుదీప్ సింగ్ పేర్కొన్నారు.

మొదట ఏప్రిల్ 10 నుంచి 19 వరకు వీరికి వీసాలు మంజూరు చేసిన పాకిస్థాన్.. ఆ తర్వాత వాటిని రద్దు చేయడం భారతీయ కుటుంబాల మత విశ్వాసాలను దెబ్బతీసిందని సుదీప్ సింగ్ విమర్శించారు. హిందూ సమాజాన్ని గురుద్వారాల నుంచి దూరం చేసేందుకు పాకిస్థాన్ పన్నిన వ్యూహాత్మక చర్యగా ఇది కనిపిస్తోందని సుదీప్ సింగ్ ఆరోపించారు. హిందూ, సిక్కు కుటుంబాల మధ్య బంధాన్ని ఎవరూ విడదీయలేరని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు సిక్కులపట్ల సానుభూతి నటిస్తూనే, మరోవైపు ఐఎస్ఐ ద్వారా భారత్‌లోకి డ్రగ్స్, ఆయుధాలు పంపిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు.

ఈ వీసాల రద్దు అంశాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ఢిల్లీ సిక్కు గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ విదేశీ వ్యవహారాల సలహాదారు పరమ్‌జిత్ సింగ్ చందోక్ తెలిపినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విధానాల ద్వారా పాకిస్థాన్ ప్రభుత్వం గురుద్వారాలలోకి వీరి ప్రవేశాన్ని కూడా నిరోధించవచ్చనే ఆందోళనలు పెరుగుతున్నాయని సుదీప్ సింగ్ అభిప్రాయపడ్డారు.

# సొంత రాష్ట్రాలకు వలస కార్మికులు..

### సూరత్ స్టేషన్‌లో తొక్కిసలాట వంటి పరిస్థితి

అహ్మదాబాద్: (వార్త వేదిక సూర్య)



పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణ, ఎల్పీజీ సంక్షోభం దేశంలోని పలు రంగాలపై ప్రభావం చూపుతున్నది. పరిశ్రమలకు అంతరాయం కలిగిస్తున్నది. దీనికి తోడు వేసవి సెలవులు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో వలస కార్మికులు సొంత రాష్ట్రాలకు తరలివెళ్తున్నారు. ఈ నేపథ్యంలో గుజరాత్‌లోని సూరత్ స్టేషన్ శనివారం నుంచి అనూహ్యంగా ప్రయాణికులతో కిక్కిరిసింది.

కాగా, ఉత్తరప్రదేశ్, బీహార్ వెళ్లేందుకు ఆదివారం ఉదయం వేలాది మంది ప్రయాణికులు సూరత్‌లోని ఉధ్నా రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. దీంతో భారీ జనసమూహాన్ని నియంత్రించేందుకు రైల్వే పోలీసులు స్వల్పంగా లాఠీచార్జ్ చేశారు. ఈ నేపథ్యంలో తొక్కిసలాట వంటి పరిస్థితి ఏర్పడటంతో గందరగోళానికి దారితీసింది.మరోవైపు భారీగా తరలివచ్చిన ప్రయాణికులను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నానికి ఆరు రైళ్లలో 21,000 మందికి పైగా ప్రయాణికులు ఉధ్నా నుంచి బయలుదేరినట్లు రైల్వే అధికారి అనుభవ్ సక్సేనా వెల్లడించారు.అయితే ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉండటం, పరిస్థితి అదుపు తప్పడంతో కఠిన చర్యలు చేపట్టక తప్పలేదని రైల్వే అధికారి వివరించారు. వేలాది మంది ప్రయాణికులతో కిక్కిరిసిన ఆ రైల్వే స్టేషన్‌కు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# నేడు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ.. షెడ్యూల్ ఇదే..!

జగిత్యాల(వార్త వేదిక సూర్య)



యావత్ తెలంగాణ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు సర్వం సిద్ధమైంది. కాంగ్రెస్‌ను వీడి కారెక్కుతున్న సీనియర్ నేత జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించే ఘట్టానికి సభా ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు సాయంత్రం 4:45 గంటలకు ఎర్రవల్లి నివాసం నుండి హెలికాప్టర్‌లో కేసీఆర్ జగిత్యాలకు బయలు దేరుతారు.

జగిత్యాల కలెక్టరేట్ వద్ద ఉన్న హెలిప్యాడ్‌లో దిగి, అక్కడి నుండి నేరుగా కేసీఆర్ పార్టీ కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడ

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య నాయకులతో గులాబీ బాస్ కీలక భేటీ నిర్వహిస్తారు. పార్టీ కార్యాలయం నుంచి సాయంత్రం 6 గంటలకు భారీ ర్యాలీగా కేసీఆర్ సభా ప్రాంగణానికి వెళ్తారు. అనంతరం జీవన్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు. 'జగిత్యాల నుంచే బీఆర్ఎస్ పూర్వ వైభవానికి నాంది పడనుంది' అని కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్న నేపథ్యంలో ఈ సభకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే సభా స్థలిని పరిశీలించిన కేటీఆర్, హరీశ్ రావు, కొప్పుల ఈశ్వర్ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# నందిని సిధారెడ్డి పొగడ్తలకు దూరంగా ఉంటూ.. సాహిత్యం కోసం పనిచేశారు: హరీశ్‌రావు

డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి అస్తిత్వం ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల నగదుతో పాటు 300 గజాల స్థలాన్ని తిరస్కరించిన గొప్ప వ్యక్తి సిధారెడ్డి అని కొనియాడారు.తెలంగాణ సమాచారం

తెలంగాణ ఉద్యమంలో నందిని సిధారెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ఉద్యమకారులను కవులు, కళాకారులను తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించారని హరీశ్‌రావు తెలిపారు. ఆయన పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో ఊపిరిపోశాయని పేర్కొన్నారు. సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం రావడం తెలంగాణతో పాటు సిద్దిపేట ప్రాంతానికి దక్కిన గౌరవమని అన్నారు. ఆస్తుల కంటే స్థిర అస్తిత్వమే తన ప్రాణంగా భావించి నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్యం కోసం పనిచేశారని తెలిపారు.

కేసిఆర్ సీఎం అయ్యాక ఉన్నత స్థాయి పదవి ఇస్తానంటే తీసుకోకుండా సాహిత్య రంగంలో జరగాల్సింది ఇంకా చాలా ఉందని.. సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసి తనకు బాధ్యతలు ఇవ్వాలని కోరారని తెలిపారు. దీంతో కేసీఆర్ సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసి సిధారెడ్డికి బాధ్యతలు అప్పగించడంతో ప్రపంచంలోనే తెలుగు మహాసభలు హైదరాబాద్ లో ఎంతో అద్భుతంగా నిర్వహించారని పేర్కొన్నారు.



ఆంధ్ర వారే ఈ తెలుగు మహాసభలు నిర్వహించవచ్చని తెలంగాణ వారికి తెలుగు మహాసభలు నిర్వహించరాదని సృష్టించిన అపోహాలను తొలగించి ఎంతో గొప్పగా మహాసభలు నిర్వహించారన్నారు. +వశీస్త్రతీఖుజూష్ట్రఅఎ =వటవతీవఅఎవ

నందిని సిధారెడ్డి పొగడ్తలు, సన్మానాలకు దూరంగా ఉంటూ సాహిత్యం కోసం ప్రజల కోసం ఎంతో పని చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఆయన గురించి ఎంత చెప్పినా ఇంకా చెప్పాల్సింది చాలా ఉంటుందని అన్నారు. ఆనాటి కాలంలో ఫేక్ ఎన్‌కౌంటర్లు, రైతుల ఆత్మహత్యలు, అంటరానితనం, మద్యపాన నిషేధం, నీటి గోస, వలసలు ఇలా అనేక రంగాల్లో పుస్తకాలు రాసి ప్రజలకు చైతన్యం కల్పించారని పేర్కొన్నారు.

# కేసీఆర్ వీరాభిమాని 'తెలంగాణ సత్తెమ్మ' మృతి



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 19

కేసీఆర్ వీరాభిమాని తెలంగాణ సత్తెమ్మ ఇక లేరు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచకు చెందిన జిందం సత్తెమ్మ అలియాస్ తెలంగాణ సత్తెమ్మ (65) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. కరీంనగర్ లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ మృత్యువాత పడింది.తెలంగాణ సమాచారం

కేసీఆర్‌కు వీరాభిమాని అయిన సత్తెమ్మ..కేటీఆర్ అంటే కూడా ఎనలేని ప్రేమ, అభిమానం చూపించేది. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న సత్తెమ్మ 2009 నుంచి కేటీఆర్ వెంటే నడిచింది. జిల్లాలో కేటీఆర్ పాల్గొన్న ప్రతి సభకు వచ్చి జై తెలంగాణ..జై కేసీఆర్.. జై కేటీఆర్ అంటూ నినాదాలు చేసి సభకు వచ్చిన వారిలో ఉత్సాహం నింపేది. కాగా, సత్తెమ్మ గ్రామం మాధ్యమనేరులో ముపునకు గురైంది.

దీంతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులో డబుల్ బెడ్ రూం ఇచ్చి కేటీఆర్ అండగా నిలిచారు. సత్తెమ్మ కొడుకు మృతితో మనోవేదనతో ఆమె అనారోగ్యం బారిన పడింది. కరీంనగర్ దవాఖానాలో ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందింది. సత్తెవ్వ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. బీఆర్ఎస్ నేతలు, ఉద్యమకారులు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కాగా, సత్తెమ్మ అంత్య క్రియలకు కేటీఆర్ హాజరు కానున్నారు.



# 'తెలంగాణ సత్తెమ్మ'కు కన్నీటి నివాళి..

### పాడె మోసిన కేటీఆర్.. వీడియో..!

వేములవాడ, (వార్త వేదిక సూర్య)

'తెలంగాణ సత్తెమ్మ'కు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కన్నీటి నివాళులు అర్పించారు. సత్తెమ్మ కుటుంబాన్ని ఓదార్చిన ఆయన.. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. తెలంగాణ ఉద్యమకారిణి, బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త అయిన సత్తెమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతోంది. కరీంనగర్ ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.తెలంగాణ సమాచారం

వేములవాడ నియోజకవర్గం అగ్రహారానికి చెందిన సత్తెమ్మ కేసీఆర్‌కు వీరాభిమాని. కేటీఆర్‌పై కూడా ఆమె ఎనలేని ప్రేమ, అభిమానం చూపించేవారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న సత్తెమ్మ 2009 నుంచి కేటీఆర్ వెంటే నడిచింది. జిల్లాలో కేటీఆర్ పాల్గొన్న ప్రతి సభకు వచ్చి జై తెలంగాణ..జై కేసీఆర్.. జై కేటీఆర్ అంటూ నినాదాలు చేసి సభకు వచ్చిన వారిలో ఉత్సాహం నింపేది. సత్తెమ్మ గ్రామం మాధ్య మానేరులో ముంపునకు గురైంది. దాంతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులో డబుల్ బెడ్ రూం ఇచ్చి కేటీఆర్ అండగా నిలిచారు.

అయితే.. కొడుకు మృతితో మనోవేదనకు గురైన సత్తెమ్మ అనారోగ్యం బారిన పడింది. కరీంనగర్‌లోని ఓ దవాఖానాలో ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. సత్తెవ్వ ఇకలేరనే విషయం తెలియగానే.. బీఆర్ఎస్ నేతలు, ఉద్యమకారులు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలో అంత్యక్రియలు నిర్వహించారు.గులాబీ పార్టీ అధినేతపై ఎనలేని అభిమానం చూపిన సత్తెమ్మ అంత్యక్రియల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఆమె కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యం చెప్పిన ఆయన పాడె మోసి సత్తెమ్మకు నివాళులు అర్పించారు.

# దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై కారు ఢీకొని వ్యక్తి మృతి.. పరారీలో డ్రైవర్..!

మాదాపూర్, ఏప్రిల్ 19 : (వార్త వేదిక సూర్య)



దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి మీద జరిగిన యాక్సిడెంట్‌లో ఓ వ్యక్తి మరణించాడు. బ్రిడ్జి మీద ఫోటోలు తీసుకుంటున్న వ్యక్తిని కారు ఢీకొనగా తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలు ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ వెల్లడించారు. మృతుడిని న్యూ హఫీజ్ పేట్ ఆదిత్య నగర్ కు చెందిన శ్యామ్ రాజ్(28)గా గుర్తించారు.

న్యూ హఫీజ్ పేట్ ఆదిత్య నగర్ కు చెందిన శ్యామ్ రాజ్(28) ఆదివారం తెల్లవారుజామున తన ద్విచక్ర వాహనంపై కేబుల్ బ్రిడ్జిపైకి వెళ్లాడు. అక్కడ బండి ఆపి ఫోటోలు తీసుకుంటుండగా జూబ్లీహిల్స్ వైపు నుంచి ఐకియా వైపు వెళ్తున్న ఓ బెంజ్ కారు వెనకాల నుంచి అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్యామ్ రెండు కాళ్లు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని దవాఖానకు తరలించారు. గాయాల తీవ్రత కారణంగా అతడు చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపారు.

శ్యామ్ భార్య సహజ ఇచ్చిన ఫిర్యాదును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. ప్రమాదానికి కారణమైన బెంజ్ కారు కలకత్తాలోని క్వాంటం మినరల్స్ అండ్ మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రిజిష్టర్ (డబ్ల్యూబీ 06బీ 7003) అయి ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే కారును అక్కడే వదిలేసి డ్రైవర్ పారిపోయినట్లు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. డ్రైవర్ కోసం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపారు.

# రీల్ కోసం బైక్‌పై ముగ్గురు సోదరుల విన్యాసాలు..

భోపాల్: సోషల్ మీడియాలో రీల్ కోసం ముగ్గురు అన్నాదమ్ములు బైక్‌పై స్టంట్లు చేశారు. వేగంగా దూసుకెళ్లడంతో నియంత్రణ కోల్పోయారు. ఒక లారీని వెనుక నుంచి ఢీకొట్టారు.

ఈ ప్రమాదంలో ఆ ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఏప్రిల్ 14న బేలా గ్రామానికి చెందిన ముగ్గురు సోదరులు బైక్‌పై స్టంట్లు చేశారు. జాతీయ రహదారి 135పై వేగంగా దూసుకెళ్లారు. వారిలో ఒక యువకుడు నాటు తుపాకీ పట్టుకుని ఊపుతూ కనిపించాడు.

కాగా, ఆ తర్వాత హైవేపై ఆ బైక్ వేగంగా వెళ్లింది. బైక్ నడిపిన యువకుడు ముందున్న లారీలను ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నించాడు. నియంత్రణ కోల్పోయిన అతడు వెనుక నుంచి ఒక లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆ ముగ్గురు సోదరులు అక్కడికక్కడే మరణించారు. మరో బైక్‌పై వారిని అనుసరించి రీల్ రికార్డ్ చేస్తున్న ఇద్దరు యువకులు కూడా అదుపుతప్పి పడిపోయారు. వారిద్దరూ స్వల్పంగా గాయపడ్డారు.

మరోవైపు ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను బేలా గ్రామానికి చెందిన 17 ఏళ్ల ఉప్లక్ష్ కోల్, 22 ఏళ్ల అభ్రీష్ కోల్, 17 ఏళ్ల హేమరాజ్ కోల్‌గా గుర్తించారు. ప్రమాద స్థలం నుంచి నాటు తుపాకీని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిర్లక్ష్యంగా బైక్ నడపటం, అతివేగం, యువకుల నిర్లక్ష్య ప్రవర్తనే ఈ ఘోర ప్రమాదానికి ప్రధాన కారణాలని పోలీస్ అధికారి తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# ప్రమాద జరగకుండా చర్యలు తీసుకోవాలి

**భాజపా మండల అధ్యక్షులు మధుసూదన్**



**మోత్కూరు, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ):** మండలంలోని పాలడుగు గ్రామంలో. రోజు, రోజుకు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని భాజపా మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలడుగు గ్రామంలో భారికేడ్లు చెడిపోయి నాలుగు నెలలు గడుస్తున్న వాటిని పునర్నిర్మాణం చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బిటి రోడ్డుపై ఆమ్లెట్ చేసిన యువకులు



**మోత్కూరు, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ):** గత 15 రోజులుగా ఎండలు మండుతున్నాయి...ఈ క్రమంలో ఆదివారం మోత్కూరు పట్టణంలో 42,డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో స్థానిక యువకులు చెరువు కట్టబిబి కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై కోడిగుడ్డు ఆమ్లెట్ వేశారు. ఈ ఆమ్లెట్ చూసిన స్థానికులు ఇంత వేడి ఉందా అంటూ ఇప్పటి నుండి జాగ్రత్తలు పాటించాలని అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ జక్కీ, కోమటి జనార్ధన్, ఎస్ కె వహీద్, నాగమణి, గోరిబి. పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి




**మోత్కూరు, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య );** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య కోరారు. ఆదివారం మోత్కూరు పట్టణంతోపాటు అడ్డగూడూరు మండలంలోని గోవిందపురం, అడ్డగూడూరు గ్రామాలలో క్రైస్తవ చర్చిలలో బాల్య వివాహాల నిర్మూలనపై స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలు చర్చి పాధర్లు,పాస్టర్లు మహిళలు యువతి,యువకులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న ఆటోను లారీ ఢీ ఇద్దరికీ గాయాలు





**మోత్కూరు, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ):** మండలంలోని పాటిమాట్ల క్రాస్ రోడ్ వద్ద ఆగి ఉన్న ఆటోను. లారీ ఢీ కొని ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ నుంచి తొర్రూరు వెళ్తున్న లారీ పాటిమట్ల క్రాస్ రోడ్డు వద్ద ఆగి ఉన్న అడ్డగూడూరు మండలం చౌళ్ళ రామరం గ్రామానికి చెందిన. ఆటోను వెనుక నుంచి ఢీకొట్టడంతో ఆటోలో కూర్చున్న ఆటో డ్రైవర్ సోమన్నకు ఆటో పక్కన బస్సు కోసం వేచి చూస్తున్న కంచనపల్లి గ్రామానికి చెందిన స్వప్న కు త్రీవ గాయ్యాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అంబులెన్స్ క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు.

# కారు ఢీకొని ఒకరు మృతి ముగ్గురికి గాయాలు



**మోత్కూరు, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారుబి బైక్‌ను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, ఎర్ర కాల్వకు చెందిన ముక్కెర చంద్రయ్య (70 ) అనే వృద్ధుడు పాలడుగు గ్రామానికి ఓ పని నిమిత్తం పై వచ్చి తిరిగి సర్వీస్ రోడ్ నుంచి ఎర్రకాల్వకు వెళ్లేందుకు బైక్ పై అవతల వైపు సర్వీస్ రోడ్డుకు వెళ్తున్న సమయంలో, వలిగొండ రోడ్డు వైపు నుంచి వేగంగా వచ్చిన కారు టీ08జీ1230 బైక్‌ను ఢీకొట్టింది. అనంతరం కారు అదుపుతప్పి పక్కనే వెళ్తున్న ఆటోను కూడా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్ పై. వెళ్తున్న వలిగొండ మండలంపొర్రకాల్వ గ్రామానికి చెందిన చంద్రయ్య సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ఈ ఘటనలో మరో ముగ్గురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది అక్కడికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను ప్రాథమిక వైద్యం అందించి అంబులెన్స్ లో వెంటనే మోత్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఈ.ఎం.టి తొంట భాస్కర్ , పైలెట్ లాదినేని సోమేశ్వర్ తెలిపారు.ఈ ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు చంద్రయ్య సోదరుడు మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సి. వెంకటేశ్వర్లు తెలిపారు.

## మున్నూరుకాపు భవనంలో సుదర్శన నరసింహ కళ్యాణంలో

# పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ):** మున్నూరు కాపు సత్రం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం నిర్వహించారు. 108 మంది దంపతులతో సుదర్శన నరసింహ హోమం జరిగింది. అనంతరం ఒక వెయ్యి ఎనిమిది మంది దంపతులతో లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కళ్యాణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వేదికలని అన్నారు. ముఖ్యంగా మున్నూరు కాపు సత్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో, భారీ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. 108 మంది దంపతులతో హోమం, 1008 మంది దంపతులతో కళ్యాణం నిర్వహించడం విశేషమని కొనియాడారు. ప్రజలందరికీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు లభించాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# కెసిఆర్ కృషి ఫలితమే మోత్కూరు బిక్కేరు వాగులోకి కాళేశ్వరం జలాలు

**బి.ఆర్.ఎస్**



**మోత్కూరు, ఏప్రిల్ 19( వార్త వేదిక సూర్య );** వేసవిలో కూడా కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వందల కిలోమీటర్లకు ప్రవహించి మోత్కూరు బిక్కేరు వాగులోకి ప్రవేశించడం ఇది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి ఫలితమే మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి బారాస పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మోత్కూరు బిక్కేరు వాగులోకి నీరు ప్రవేశించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిక్కేరు వాగులో నిలబడి మాజీ ముఖ్యమంత్రి ,బారాస అధినేత కే చంద్రశేఖర రావు, మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ చిత్రపటాలకు పూలాభిషేకం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న కన్నీళ్లను చూసి ముందు చూపుతో కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కాంగ్రెస్ నాయకులు ప్రాజెక్టు కూలిపోయిందని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, కౌన్సిలర్ నల్ల మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, డీవీఎంసీ సభ్యులు దాసరి తిరుమలేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్, కూరెళ్ల పరమేష్, సర్పంచ్ ఎంపీటీసీలు బయ్యని పిచ్చయ్య, పానుగుల్ల విష్ణు, స్థానిక నాయకులు, నల్ల ప్రభాకర్ మన్నే భీమయ్య, చేతరాశి వెంకన్న, అన్నందాసు మత్స్యగిరి, జంగశివ,అన్నం దాసు విద్యాసాగర్, బుర్ర వెంకన్న,యశ్వంత్ చారి, బద్దుల చిట్టిబాబు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రణదీవే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు నిర్మించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గొరిగె సోములు**



**రామన్న పేట, ఏప్రిల్ 19,(వార్త వేదిక సూర్య) :** భారత కార్మిక ఉద్యమ నాయకుడు బిటి రణదీవే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోరిగె సోములు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు మండల కార్యాలయంలో భారత కార్మిక ఉద్యమ నాయకులు,సిఐటియు మొదటి అఖిలభారత అధ్యక్షులు బిటి రణదీవే 36వ వర్ధంతి సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి చిత్రపటానికి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల జీవితాలతో ఆటలాడుతోందని ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్లు అమలవుతున్నాయని కార్మికులపై పెను భారాలు మోపుతున్నాయని అన్నారు. చేసిన పనికి కనీస వేతనాలు రాకుండా, సంఘాలు పెట్టుకోకుండా పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఎర్రతివాచీలు పరుస్తుందని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా కార్మిక లోకమంతా రోడ్లమీద కొచ్చి సమ్మె నిర్వహించి నిరసన తెలిపిన ప్రభుత్వంలో చలనం లేదని కార్మిక వ్యతిరేక చట్టాలపై స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీటీ రణదీవే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో కార్మికులను ఏకం చేసి సిఐటియు పోరాడుతుందని ఈ పోరాటంలో కార్మికులంతా కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, భావాన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**రామన్న పేట, ఏప్రిల్ 19,(వార్త వేదిక సూర్య) :** రామన్న పేట మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సంవత్సరానికి "ఆరోహణ" అనే థీమ్‌ను ఎంపిక చేశారు. "ఆరోహణ" అంటే విజయపథంలో ముందుకు సాగడం అనే అర్థాన్ని సూచిస్తుంది. ఈ థీమ్ ద్వారా విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రేరణ పొందారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. వారి ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ముఖ్య అతిదిగా దుబ్బ కిషన్ ఇంటెలిజెన్స్ జ× హాజరై విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంటూ చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు.జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు..కట్ట శేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సా దించాలన్నారు. డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పుస్తక పఠనాసక్తి పెంపొందించుకుని క్రమశిక్షణతో చదువులో రాణించాలన్నారు. పి.శ్రీనివాస్ పి.హెచ్ డి స్కాలర్ మాట్లాడుతూ ప్లే వే మెథడ్ విద్యాబోధన ద్వారా విద్యార్థులు సులభంగా నేర్చుకోగలరన్నారు.విద్యార్థుల తల్లి తండ్రులు జిక్ర తబస్సుం,వసుంధర వేదికను పంచుకొని స్కూల్ తో అనుభవాలను పంచుకున్నారు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు వార్షికోత్సవం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని సమగ్ర అభివృద్ధిని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీమతి రేఖ వార్షిక నివేదికను సమర్పిస్తూ పాఠశాల సాధించిన విజయాలు, విద్యార్థుల ప్రతిభ, మరియు భవిష్యత్ లక్ష్యాల గురించి వివరించారు. ఆమె తన ప్రసంగంలో విద్యార్థులను మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అక్రమ్ ,సంతోష నరసింహ, సంధ్య, విజయ్ శ్రీ, వినిష లత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




కేంద్రంలోని నాగార్జున పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సంవత్సరానికి "ఆరోహణ" అనే థీమ్‌ను ఎంపిక చేశారు. "ఆరోహణ" అంటే విజయపథంలో ముందుకు సాగడం అనే అర్థాన్ని సూచిస్తుంది. ఈ థీమ్ ద్వారా విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. వారి ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ముఖ్య అతిదిగా దుబ్బ కిషన్ ఇంటెలిజెన్స్ జ× హాజరై విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంటూ చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు.జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు..కట్ట శేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సా దించాలన్నారు. డాక్టర్ నాగేశ్వర రావు మాట్లాడుతూ పుస్తక పఠనాసక్తి పెంపొందించుకుని క్రమశిక్షణతో చదువులో రాణించాలన్నారు. పి.శ్రీనివాస్ పి.హెచ్ డి స్కాలర్ మాట్లాడుతూ ప్లే వే మెథడ్ విద్యాబోధన ద్వారా విద్యార్థులు సులభంగా నేర్చుకోగలరన్నారు.విద్యార్థుల తల్లి తండ్రులు జిక్ర తబస్సుం,వసుంధర వేదికను పంచుకొని స్కూల్ తో అనుభవాలను పంచుకున్నారు .స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు వార్షికోత్సవం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని సమగ్ర అభివృద్ధిని సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీమతి రేఖ వార్షిక నివేదికను సమర్పిస్తూ పాఠశాల సాధించిన విజయాలు, విద్యార్థుల ప్రతిభ, భవిష్యత్ లక్ష్యాల గురించి వివరించారు. ఆమె తన ప్రసంగంలో విద్యార్థులను మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అక్రమ్ ,సంతోష నరసింహ, సంధ్య, విజయ్ శ్రీ, వినిష లత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 324
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి సోమవారం, ఏప్రిల్ 20, 2026

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందడి షురూ

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో. 77 జడ్పీటీసీలు, 766 ఎంపీటీసీలు
- పోలింగ్ కేంద్రాల వారిగా జాబితాకు కసరత్తు


**రామన్నపేట ఏప్రిల్ 19 (వార్తా వేదిక సూర్య):** మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం. ఓటర్ల జాబితా ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన ఎన్నికల కమీషన్. ఈనెల 23న లోపు ముసాయిదా జాబితా సిద్ధం చేసి ప్రచురించాలని ఆధికారులకు ఆదేశించిన ఈసీ. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 77జెడ్పిటిసి స్థానాలు, 766 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఇవి 2019 స్థానిక సంస్థల ఎన్నికల నాటి అధికారిక గణాంకాలు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికల కోసం వార్డుల పునర్విభజన.. కొత్త మండలాల ఏర్పా టును బట్టి ఈ సంఖ్యలో స్వల్ప మార్పులు ఉండవచ్చు.

## పోలింగ్ కేంద్రాల వారిగా జాబితాకు కసరత్తు

మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికల కోసం జాబితాలో నియోజకవర్గాల్లోని అదనపు ఓటర్ల వివరాలను మండలాల వారీగా గుర్తించి, వాటిని సంబంధిత పంచాయతీ,పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న జాబితాలకు జత చేయాలనిఅన్నిజిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘంఆదేశించింది. వీటి ఆధారంగా ఎంపీటీసీ,జడ్పీటీసీల పరిధిలోని గ్రామపంచాయతీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలు రూపొందించాలని తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఈ జాబితాలను జిల్లాపంచాయతీ అధికారి ధ్రువీకరణ తర్వాత,సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)యూజర్ మాన్యువల్ సూచనల ప్రకారం పోలింగ్ కేంద్రాలకు అనుసంధానించాలనిపేర్కొంది. ఆ డేటాలో ఏవైనా వ్యత్యాసాలున్నట్లు గమనిస్తే, వాటిని ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల సంఘానికి నివేదించా లని సూచించింది. వాటిని ఆమోదించిన తర్వాత ముసాయిదా జాబితాలనుగ్రామాల వారీగా విడుదల చేస్తారు. అభ్యంతరాలు, సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని తుది జాబితా విడు దల చేస్తారు. ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సు, ఇతరఏర్పాట్లు చేస్తారు. అని అధికారులు పేర్కొంటున్నారు.

## కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలన

2019 సంవత్సరంలో మే 6 10 14 తేదీల్లోఎన్నికలు జరగ్గా వెంటనే ఫలితాలు ప్రకటించారు.జూన్ లో ఎంపీపీ, జడ్పీ చైర్పర్సన్లను ఎన్నుకున్నారు. 2024 జూన్ లో వారి పదవీకాలం ముగిసింది. అప్పటినుంచి ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. వాస్తవానికిరెండు దశల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ ఇవ్వగానామినేషన్ల స్వీకరణ మొదలైంది. బీసీ రిజర్వేషన్లకుసంబంధించిన పిటిషన్ విచారణ సందర్భంగా అక్టోబరు 9న రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత హైకోర్టు అనుమతితో గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. రిజర్వేషన్ల విధానాన్ని ప్రకటించిన తర్వాతదానికి అనుగుణంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకుసైతం హైకోర్టు అనుమతితో మే నెలలో నిర్వహించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.




## 77 జడ్పీటీసీలు, 766 ఎంపీటీసీలు

తాజాగా మళ్లీ వచ్చే ఎన్నికల కోసం ఇప్పటికే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల జాబితాను రూపొందించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 77 జడ్పీటీసీ స్థానాలు, ఆ మేరకుమండల ప్రజా పరిషత్ చైర్పర్సన్లు (ఎంపీపీ), 77 766ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసింది. నల్లగొండ జిల్లాలో 33 మండలాలకు 33 జెడ్పిటిసిలు 33 ఎంపీపీలు, 353 ఎంపీటీసీలు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలకు 23.జెడ్పిటిసిలు 23 ఎంపీపీలు 235 ఎంపీటీసీలు. భువనగిరి యాదాద్రి జిల్లాలో 17 మండలాలకు 17 జెడ్పిటిసిలు, 17 ఎంపీపీలు, 178 ఎంపీటీసీలు ఖరారు అయ్యే అవకాశం ఉంది.

# వేసవికాలంలో కిడ్నీ రోగులు జాగ్రత్తగా ఉండాలి



**మోత్కూరు, ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య):** వేసవి కాలంలో ఎండలు మండిపోతున్నాయని కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎంతో అప్రమత్తలతో వ్యవహరించాలని హైదరాబాద్ (రామంతపూర్ ) మ్యాట్రిక్స్ హాస్పిటల్ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మోత్కూరులో శ్రీ లక్ష్మీనర్సింహ్మా ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మండల,జిల్లా మ్యాట్రిక్స్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వేసవి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కిడ్నీ రోగులు, వేసవిలో స్వచ్ఛమైన నీరు అధికంగా తాగాలని, సూచించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు డాక్టర్ల సూచన మేరకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం రెడ్ క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ ఈ వేసవిలో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 112 మంది రోగులకు వైద్య పరీక్షలు బీపీ, షుగర్, కిడ్నీ పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందజేశారు. శిబిరంలో డయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ గురు రాజ్,కులకర్ణి ,ఆర్థోసర్జన్ డాక్టర్ రాజకుమార్, రెడ్ క్రాస్ మండల అధ్యక్షుడు ఓ సత్యనాద్ ,జిల్లా డైరెక్టర్ ఎస్. ఎన్. చారి, ప్రతినిధులు చేపురి.అనిల్ ,కె నర్సిరెడ్డి యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, నాయకులు శివ,మ్యాట్రిక్స్ హాస్పిటల్ మేనేజర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




# అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

**మోత్కూరు, ఏప్రిల్ 19( వార్తా వేదిక సూర్య ):** అగ్ని ప్రమాదాల నివారణపై పట్టణంలోని తేజ నర్సింగ్ హోమ్ వద్ద అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్నిమాపక కేంద్రం అధికారులు ఆ ఆసుపత్రి ముందు ఆసుపత్రి సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఎస్సై భీముడు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది జి వెంకటేశ్వర్లు, బి అమరేందర్ రెడ్డి,డి నరేష్, బి రవీందర్ నాయక్, కే నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నిమ్మ నగర్‌లో ఘనంగా పోచమ్మ పండుగ

- పోటెత్తిన రాజకీయ ప్రముఖులు




**మోటకొండూరు, ఏప్రిల్ 19 (వార్త వేధిక సూర్య):** మోటకొండూరు మండల పరిధిలోని అబిద్ నగర్ గ్రామ పంచాయతీ నిమ్మ నగర్ గ్రామంలో పోచమ్మ తల్లి పండుగ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు కీలక రాజకీయ నాయకులు తరలివచ్చారు.ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు బీస కృష్ణంరాజు, పన్నాల నర్సిరెడ్డిలతో పాటు గ్రామ నాయకులు బీస బిక్షపతి, సామ జాన్ రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య పాల్గొన్నారు. అలాగే స్థానిక సర్పంచులు నాయిని అమరావతి రామచంద్ర రెడ్డి, మామిడాల నర్సమ్మ మల్లయ్య, ఉపసర్పంచులు సైరెడ్డి కృష్ణారెడ్డి, కోల కృష్ణ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా నాట్యమండలి కళాకారులకు అవకాశాలు కల్పించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య ) :** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరి గుట్ట బ్రహ్మోత్సవాలలో స్థానిక తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారులకు ప్రదర్శనలలో అవకాశం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, దేవస్థానం ఈవో భవాని శంకర్ ను కోరారు. ఆదివారం రోజున కళాకారులు, చిరు వ్యాపారుల, మరియు స్థానిక సమస్యలపై సిపిఐ ప్రతినిధి బృందం దేవస్థానం ఈవో భవాని శంకర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారులు సమాజ సమస్యలను ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని తెలిపారు. అలాంటి కళాకారులకు బ్రహ్మోత్సవాల వంటి మహత్తర వేదికల్లో ప్రదర్శనలకు అవకాశం కల్పించడం ద్వారా సంప్రదాయ కళలకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. యాదగిరిగుట్ట కొండపై పలు స్థానిక సమస్యలను ఈవో దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, చెక్క వెంకటేష్, ఎండీ ఇమ్రాన్, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# పాటిమాట్ల పంచాయితీకి ఫ్రీజర్ బాక్స్ అందజేత

**మోత్కూరు, ఏప్రిల్ 19 (వార్త వేదిక సూర్య );** మండలంలోని పాటిమాట్ల గ్రామంలో రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు రోజు రోజుకు దూసుకుపోతున్నాయి. ఈ గ్రామ ప్రజలు ఆకాల మృతి చెందితే ఫ్రీజర్ బాక్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని రాజమాత ఫౌండేషన్ సమాచారం తెలియగానే లయన్స్ క్లబ్ హైదరాబాద్ (జూబ్లీహిల్స్ క్లబ్ ) సహకారంతో ఆ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం గ్రామ సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి లకు అందజేశారు. గ్రామంలో నిరుపేద 40 మంది విద్యార్థులకు ప్రతిరోజు ట్యూషన్ చెప్పించడం, వృద్ధులను వారికి అవసరమైన వస్తువులను,వివిధ కార్యక్రమాలను గ్రామ ప్రజల ప్రశంసలు పొందుతున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండ రమా విజయ్ రెడ్డి మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుంచి రాజమాత ఫౌండేషన్ నుంచి చేస్తున్న సామాజిక సేవలు కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్ లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ ఫ్రీజర్ బాక్స్ గ్రామ ప్రజలు ఎవరికీ అవసరం ఉన్న గ్రామపంచాయతీలో ఉంటుందని తమకు సమాచారం ఇచ్చి తీసుకెళ్లవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ




ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ రెడ్డి, సభ్యులు గనగాని రాజేష్, రచ్చ సర్వారెడ్డి, కమలమ్మ ,యువకులు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం నూతన అధ్యక్షుడిగా అచ్చిన మల్లయ్య



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 19 ( వార్త వేదిక సూర్య) :** మండలంలోని వంగపల్లిలో శ్రీ బీరప్ప కామరాతి ఆలయంలో కురుమ సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. పరిశీలకులు మాజీ కురుమ సంఘం అధ్యక్షులు రేగు బాలనర్సయ్య, ఎన్నికల అధికారి కల్లేపల్లి శ్రీశైలం, ఉపసర్పంచ్ చిన్నం మల్లయ్య పర్యవేక్షణలో కురుమ సంఘం సభ్యులందరూ కలిసి నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుమ సంఘం అధ్యక్షుడిగా అచ్చిన మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా జోగు మహేష్ ఎన్నికయ్యారు. సంఘ సభ్యులు అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్ని కార్యక్రమాలలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కుల పెద్దలు సూచించారు. కురుమ సంఘం గ్రామ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అచ్చిన మల్లయ్యను సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా చైతన్య వంతులై ఐక్యంగా ఉండాలన్నారు. కురుమల హక్కుల సాధనకు, వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం యూత్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుజ్జ సిద్దులు, ప్రధానకార్యదర్శిగా జోగు భాను ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పెద్ద కురుమ గోధుమ బీరయ్య, శెలువోజి జోగు చంద్రయ్య, వార్డు సభ్యులు చిన్నం మల్లేష్, కళ్ళే వినోద్, కుల సభ్యులు అచ్చిన కృష్ణస్వామి, ఒగ్గు నవీన్, ఏడపల్లి మహేష్, జోగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.





మీ చిన్నారుల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా !
అయితే మా వార్తావేదిక సూర్య దినపత్రికలో కేవలం 1000 రూ॥లకే ప్రచురించబడును.
వివరాలకు సెల్: 9985389183
AD SIZE: 100 MM X 80 MM

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**